నేటి దినపత్రిక
సూర్య
17వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 22 అక్టోబర్ 2023 : పేజీలు 11

## శ్రీ గజలక్ష్మి అలంకారంలో కన్యకా పరమేశ్వరి దేవి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు శుక్రవారం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మ వారు శ్రీ గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మ వారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అలంకారాలను చూసి తరించారు. సాయంత్రం అలాగే అమ్మవారికి సహస్రదీపాలంకరణ సేవలు నిర్వహిం చారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించినట్టు ఆర్యవైశ్య కమిటీ చైర్మన్ లింగం పట్టాభిరామయ్య ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ మూర్తి తెలిపారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువరాదు

### - కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లా ఎస్పీ కృష్ణారావు



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** పోలీసు అమరవీరుల త్యాగాలను మరువరాదని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా శనివారం ఉదయం జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరులైన పోలీసు వీరులకు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్ ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్ సరిహద్దులో

మిగతా 2లో

### -సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్
### -11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు

**సిద్దవటం మేజర్ న్యూస్:** పోలీసు అమరవీరుల త్యాగాలను మరువరాదని సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ ముఖ్య అతిధిగా విచ్చేసి బెటాలియన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరిం చారు. సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్, 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు అమరులైన పోలీసు వీరులకు ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు అర్పించారని, వారి ధైర్యాన్ని మరియు త్యాగాన్ని స్మరించుకోవడానికి, మరియు యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. సరిహద్దులలో పర్వతశ్రేణులు, మంచు కొండల



వంటి క్లిష్ట పరిస్థితులు ఉంటాయని, అయినప్పటికీ మన జవానులు దేశ రక్షణలో నిరంతరం మునిగి ఉంటారన్నారు. రాష్ట్రంలోని పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో, చట్టాలను పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. 11వ ఏపీఎస్పీ కమాం డెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల

మిగతా 2లో

## సచివాలయాలు గ్రామానికి వెన్నెముకలు : ఎమ్మెల్యే మేడా



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని సోమవరం గ్రామంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సచివాలయం రైతు భరోసా కేంద్రం క్లినిక్లను ప్రారంభించారు ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు భరోసా కలిగేలా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన రిజిస్ట్రేషన్స్ కౌంటర్ ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్స్ మందులు పంపిణీ కౌంటర్ ను పరిశీలించి అక్కడున్న వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేసిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి ఆ గ్రామ సర్పంచ్ నేహా రెడ్డి విఆర్ విద్యాసంస్థల అధినేత వీఆర్ రెడ్డి వీరబలి మండల అధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి , ఎంపీటీసీలు సర్పంచులు జేఏసీ కన్వీనర్లు వైయస్సార్సీపి ముఖ్య నాయకులు వీర నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దసరా శుభాకాంక్షలు
సూర్య


జి.జె. వెంకటరెడ్డి
మండల పరిషత్ అభివృద్ధి అధికారి
రాజుపాలెం

నేటి దినపత్రిక సూర్యకు 17వ వార్షికోత్సవ శుభాకాంక్షలు పత్రిక యాజమాన్యానికి, సిబ్బంది, జర్నలిస్టు మిత్రులకు, ప్రజలకు విజయదశమి, దీపావళి శుభాకాంక్షలు


బి.షాకీర్ అలీఖాన్
మండల విస్తరణ అధికారి
మండల ప్రజాపరిషత్, రాజుపాలెం

గ్రామ పంచాయతి కార్యదర్శులు, రాజుపాలెం( మండలం) వైయస్సార్ కడప (జిల్లా)

ఎం. విజయలక్ష్మి
రాజుపాలెం
కె.వి. సురేంద్ర
అర్కకటవేముల
కె.వెంకటయ్య
సిహెచ్ కూలూరు-పగిడాల
కె.బాబు
కొర్రపాడు-టంగుటూరు

కె .కపిరాజు, ఏరవపాళెం
కె.నాగార్జున
కుమ్మర పల్లె
కె. నవీన్ కుమార్
పర్లపాడు
జి .శ్రీనివాసులు, వెలవలి
బి. పవన్ కుమార్
వెంగళాయపల్లె

ఎన్. కుషలవ రెడ్డి
గాదె గూడూరు
ఆర్. బాల దస్తగిరి రెడ్డి
గోపాయపల్లి
ఆర్.సుబ్బ రామాంజనమ్మ
చిన్న శెట్టిపల్లి
వి.భాగ్యశ్రీ
వాసుదేవపురం

## ఉరుసు ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో జరుగు హజరత్ మహబూబ్ సుభాని ఉరుసు ఆహ్వాన పత్రికలను శనివారం దర్గా వద్ద దర్గా కమిటీ అధ్యక్షులు అగ్రహారం కాలేశా ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ 15 వ సంవత్సర ఉరుసు ఉత్సవాలు 28వ తేదీన దీపోత్సవం,29న గంధోతవం,30 వ తేదీన ఉరుసు,ఖవాలీ పోటీలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జహీర్, రఫీ, కార్యదర్శి మహమ్మద్, మెకానిక్ మస్తాన్, ఇంతియాజ్, అశ్రాఫ్, గౌస్, వినయ్, వల్లి, ఖలీల్, బావాజీ, దర్గా కమిటీ సభ్యలు తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ అంకాలమ్మ ఆలయంలో శనివారం ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ మరియు ఎండోమెంట్ అధికారి రమణ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ అధికారులు మాట్లాడుతూ దసరా పండుగ మరియు దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని పాత్రికేయ మిత్రులకు సత్కరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ చైర్మన్ ఎండోమెంట్ అధికారుల చేతుల మీదుగా వారిని సత్కరించుకోవడం సంతోషాన్ని కలిగిస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, చంద్రమోహన్ రెడ్డి మురళి, జయరాం రెడ్డి, విశ్వనాథ్, వివేక్ యాదవ్, ఓం ప్రకాష్, కృష్ణ కుమార్ మరియు ఇతర పాత్రికేయ మిత్రులు ఆలయ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదానానికి విరాళం



**చక్రాయపేట మేజర్ న్యూస్:** చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో శనివారం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి తొండూరు గ్రామానికి చెందిన కీ.శే.ఆడికె రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ ఆడికె నాగేశ్వర రెడ్డి (సైంటిస్ట్) ధర్మపత్ని శ్రీమతి మంజుల వీరి కుమారుడు ప్రణీత్ కుమార్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు 2,00,116 రూపాయలు విరాళం ఇస్తూ 1000 మందికి అన్న ప్రసాద వితరణ చేశారనిలి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రం, తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ రూములు ఓపెన్ టెండర్ల ఆహ్వానం

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల నూతన ఆర్టీసీ బస్టాండ్ లో గల నాలుగు రూములను ఓపెన్ టెండర్లకు ఆహ్వానం పలకడం జరుగుతుందని డిపో మేనేజర్ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందుల డిపో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిపో మేనేజర్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నూతన ఆర్టీసీ బస్టాండ్ ఆవరణములో పైన గల నాలుగు రూములను ఓపెన్ టెండర్లకు ఆహ్వానించారు. టెండర్ అప్లికేషన్లను పులివెందుల డిఎం కార్యాలయంలో ఈనెల 26వ తేదీ వరకు అప్లికేషన్లు అందజేయడం జరుగుతుందని, 27వ తారీకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల లోపు కడపలో గల ఆర్ ఎం కార్యాలయంలో టెండర్ బాక్సులో వెయ్యవలెనని తెలియజేశారు. మిగతా వివరాల కోసం పులివెందులలోని డిపో మేనేజర్ ఫోన్ నెంబర్‌కు 9959225780 సంప్రదించవలెనని తెలియజేశారు ఎవరైనా ఆసక్తి ఉన్నవారు ఈఓపెన్ టెండర్‌లో పాల్గొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే కఠిన చర్యలు

**రామాపురం, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులు కంపల్సరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపవలెనని అలా నడపకపోతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కొండారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించకుండ వెళుతున్న వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారుల పైన బాగా రద్దీ ఉండడంతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని వాటిలో హెల్మెట్ ధరించకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనదారులే ఎక్కువ మరణిస్తున్నారని హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు తలకు దెబ్బలు



తగలకుండా ప్రాణాలైనా నిలబెట్టుకోవచ్చని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులకు గతంలో జరిగిన ప్రమాదాలలో గాయపడి మరణించిన వారి ఫోటోలను ద్విచక్ర వాహనదారులకు చూపిస్తూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని వారిని కోరారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిస్తే కఠిన చర్యలు తప్పవని ద్విచక్ర వాహనదారులకు తెలిపారు.

# పేదలకు మెరుగైన వైద్యం : ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్:** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రామనపల్లె గ్రామ పంచాయతీలో సర్పంచ్ స్వప్నం దీపిక,ఉప సర్పంచ్ పుత్త వేణుగోపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి ఆయన తనయులు చింతకొమ్మదిన్నె జెడ్పిటిసి నరేన్ రామాంజనేయులు రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య పరీక్షలను పర్యవేక్షించారు.అలాగే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను వారు పరిశీలించి మాట్లాడారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే సీఎం ఆశయమని తెలిపారు.గ్రామీణ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నారు.దీనికోసం జగన్మోహన్ రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ అనే కాన్సెప్ట్ తీసుకురావడం జరిగిందని. గతంలో ఏదైనా జబ్బు వస్తే ఆస్పత్రులకు వెళ్లి గంటల కొద్ది సమయం వెచ్చించి తమ ఆరోగ్యాన్ని చూపించుకునే వారని నేడు అన్ని రకాల డాక్టర్ల బృందమే గ్రామం ముంగిటికీ రావడం అక్కడే అన్ని పరీక్షలు నిర్వహించడం.అవసరమైతే ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య చికిత్సలకు పంపించడం జరుగుతుందన్నారు.అలాగే అక్కడ సాధ్యమైనంత వరకు కొన్నింటికి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టడం ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని వారు కొనియాడారు.అదేవిధంగా ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అద్దాలను అందజేశారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ సురక్ష కార్యక్రమాన్ని సందర్శించి అక్కడ ఉన్న డాక్టర్లతో మాట్లాడి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ చల్లా వెంకటసుబ్బారెడ్డి, రామన చంద్రమోహన్ రెడ్డి, సర్పంచులు సొంట్టం నారాయణరెడ్డి,వైద్యాధికారి డాక్టర్ బి.చెన్నారెడ్డి,మండల ప్రత్యేక అధికారి సిహెచ్ వెంకటసుబ్బయ్య,తహసీల్దార్ అలీ ఖాన్,ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ,ఈఓపిఆర్డి సురేష్ బాబు,ఏపిఎం గంగాధర్,కార్యదర్శి శాంతమ్మ, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది,మండల వైసీపీ నాయకులు,వాలంటీర్లు, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కె బుడుగుంట పల్లి బ్రహ్మోత్సవాలలో పంజం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం కే బుడుగుంట పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. స్థానిక సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ ,సూరి ఆహ్వానం మేరకు శనివారం సాయంత్రం వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించిన ,అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమారెడ్డి, అనంతరం చేర్మేన్ కు గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో శ్రీధర్ మనీ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువరాదు



(మొదటి పేజీ తరువాయి) కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు అర్పించారని, వారి ధైర్యాన్ని మరియు త్యాగాన్ని స్మరించుకోవడానికి, మరియు యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21 న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. భారతదేశానికి చైనా, పాకిస్తాన్ తదితర దేశాలతో గల సరిహద్దులలో ప్రమాదం ఎప్పుడు ముంచుకొస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయని, ఆ సరిహద్దులలో పర్వతశ్రేణులు, మంచు కొండలు వంటి క్లిష్ట పరిస్థితులు ఉంటాయని, అయినప్పటికీ మన జవానులు దేశ రక్షణలో నిరంతరం మునిగి ఉంటారన్నారు. రాష్ట్రంలోని పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో, చట్టాలను పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని, రాత్రిపూట పెట్రోలింగ్, ట్రాఫిక్ ను నియంత్రించడం, మెడికల్ ఎమర్జెన్సీలు, ప్రకృతి వైపరీత్యాలు తదితర అంశాలలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగనిరతికి ప్రతి సంవత్సరము అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల దినముగా పరిగణిస్తున్నామన్నారు. దేశభద్రత కోసం పగలనక, రేయనక, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్ళు, అధికారులు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పరమార్థాన్ని గుర్తిస్తూ కొనియాడుట అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పుడు, జిల్లా పోలీసు కార్యాలయం చుట్టూ రాళ్ళూ, గుట్టలు ఉండి చిన్న అడవి మాదిరి ఉండేది. కానీ హోంగార్డ్ నుంచి పై అధికారుల వరకు అందరూ కష్టపడి పనిచేసి, శ్రమదానం చేసి ప్రస్తుతం ఈ రూపు సంతరించుకుందని, మన కష్టానికి తోడుగా జిల్లా కలెక్టర్ సహకారంతో మన పోలీస్ గ్రౌండ్ సుందరంగా తయారు అయ్యిందన్నారు. జిల్లాకు చెందిన చాలా మంది ఆర్మీ, పోలిస్ మరియు ఇతర రక్షణ విభాగాలలో భారత దేశం అంతటా ప్రాణాలకు తెగించి దేశ రక్షణలో భాగంగా ఉన్నారన్నారు. ఈ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లలో పనిచేస్తున్న పోలీసులను కోరేది ఏమంటే మనమందరం కష్టపడి ప్రజా రక్షణలో నిమగ్నమై ప్రజల యొక్క ఆస్తులను, వారి ప్రాణాలను కాపాడుతూ వారికి అవసరమైనప్పుడు మనము ఉన్నాము అని వారికి భరోసా ఇచ్చినప్పుడే, అమరులైన పోలీసులకు నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయి అమరులైన పోలీసులు అందరికీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి) త్యాగనిరతికి ప్రతి సంవత్సరము అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల దినముగా పరిగణిస్తున్నామన్నారు. దేశభద్రత కోసం పగలనక, రేయనక, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్ళు, అధికారులు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పరమార్థాన్ని గుర్తిస్తూ కొనియాడుట మనందరి కర్తవ్యము అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉన్నది. అయినప్పటికీ ధైర్యంతో పోలీసులు ముందుకు దూసుకుపోతూనే ఉన్నామని, ఉగ్రవాదం, తీవ్రవాదం, కరుడుగట్టిన మతోన్మాదం మితిమీరి పోతున్న ప్రస్తుత తరుణంలో పోలీసు వృత్తి ప్రాణాలతో చెలగాటం అని తెలిసి కూడా వాటిని లెక్కచేయక ప్రజాసేవలో నిమగ్నం అవుతున్నామన్నారు. అనేక క్లిష్ట పరిస్థితులలో అనగా అగ్నిప్రమాదాలు, తుఫాన్ లు సంభవించిన్నప్పుడు పోలీసుల పాత్ర చాలా కీలకమన్నారు. పోలిసులు ఇతర రక్షణ విభాగాలలో భారత దేశం అంతటా ప్రాణాలకు తెగించి దేశ రక్షణలో భాగంగా ఉన్నారన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కు చెందిన శామ్యూల్, రమేష్‌లు ప్రాణాలు కోల్పోయి అమరులయ్యారని వారితో పాటుగా పోలీసులు అందరికీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ గులాం దస్తగిరి, అసిస్టెంట్ కమాండెంట్లు జయ ప్రసాద్, శ్రీనివాస రావు, వెంకట్ రెడ్డి, ఆర్.ఐ లు అలీబాష, కే.వి రమణ, రంగారావు, సి.ఆర్.కే రాజు, ఆంజనేయులు, ఆర్.ఎస్.ఐ లు బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి మాత



నందలూరు మేజర్ న్యూస్ :మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసినవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7 వ రోజు శనివారం మీనాక్షి దేవి అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గ్రామ పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆలయ అర్చకులు చెరుకుముడి మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో పంచామృ తాభిషేకం, చండీ పారాయణం, నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆ మొక్కలను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయం త్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఉభయ దారులు గెలివి రత్నం శెట్టి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యద ర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు గెలివి జయలక్ష్మి, చలపాటి మాధవి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.నేడు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8 వ రోజు ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్ తెలిపారు.

## ఆలయ భూములపై బహిరంగ వేలం



**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:**మండలంలోని తవళం పంచాయతీలో వెలసిన శ్రీ నీలమల్లేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన నాలుగు సర్వే నెంబర్లలో గల మామిడి తోటలో శనివారం ఆలయ కార్యనిర్వక అధికారి టి మంజుల ఆధ్వర్యంలో తవళం నందు నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు పాల్గొని ఐదు ఎకరాల్లో ఉన్నటువంటి మామిడి తోటలకు వేలం నిర్వహించారు ఈ వేలం పాట ద్వారా రెండు లక్షల 57, వేల 500 రూపాయలు ఆదాయం వచ్చినట్లు వార్త చెప్పారు ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహక అధికారి టి మంజుల మీడియాతో మాట్లాడుతూ నిమ్మనపల్లి మండలం తవళం పంచాయతీలో వెలసిన శ్రీ నేలమల్లేశ్వర స్వామి దేవస్థానం కు చెందిన భూములలో ఐదు ఎకరాల లో మామిడి తోటను నిర్మించడం జరిగింది. శనివారం వేలంలో 2,57,500 ఆదాయం సమకూర్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యనిర్వాహక అధికారి టి మంజుల జూనియర్ అసిస్టెంట్ ఎం రవికుమార్ తాత్కాలిక కమిటీ సభ్యులు గోపాల్ దేవస్థానం గుమస్తా జి మహేష్ ఆర్ఐ రమణారెడ్డి గ్రామస్తులు శంకర గంగాధర ఎల్లారెడ్డి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ దారులకు స్థలం కేటాయింపు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో శనివారం మదనపల్లి వన్ డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్టాండ్ లో రూముల కొరకు టెండర్ వేసుకున్న టెండర్ దారులకు ట్రాఫిక్ సూపర్వైజర్ డి గంగన్న ఆధ్వర్యంలో వారికి కేటాయించబడిన స్థలములను ఆర్టీసీ ఇంజనీరింగ్ సిబ్బంది కొలతలు చూపించి వారికి కేటాయించిన స్థలాలను అప్పగించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది రిజ్వాన్ బేగ్, సిద్ధ నాగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వి.ఆర్.ఓ.కు దాతలు ఆదుకోండి



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మండలము, మేళ్లచెరువు గ్రామ వి.ఆర్.ఓ. టి. వెంకటరమణనకు, ప్రమాదవశాత్తు గత గురువారము ఉదయము బైక్ అక్సిడెంట్ అయ్యి తీవ్రగాయాలు అయినవి. ప్రస్తుతము స్విమ్స్ తిరుపతి నందు ఆపరేషన్ చేయవలెనని వైద్యులు తెలిపి యున్నందున, ఆర్థికముగా ఇబ్బందులు యున్నవని, హెల్త్ కార్డు కూడా లేదని తెలిసినది. కావున, దాతలు, సహోద్యోగులు వైద్యమునకు ప్రతి ఒక్కరు మీకు తలచిన ఆర్థిక సాయము చేయవలయునని,అతని ఫోన్ పే.నెంబర్ 9885594952 చేయాలని కోరుతున్నారు.

## వేములలో యాత్ర2 సినిమా షూటింగ్



**వేముల మేజర్ న్యూస్:** మండలం లోని స్థానిక వేములలో శనివారం ఉదయం 6 నుంచి యాత్ర-2 సినిమా షూటింగ్ ప్రారంభం అయింది.ఈ యాత్ర -2 సినిమాలో జీవా(వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాత్ర లో)హిరోగా నటిస్తున్నారు. హిరో జీవా వేముల లోని పురవీదులలో వేముల మండల కన్వీనర్, నాగేళ్ల సాంబశివారెడ్డి,వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణ,ఆలాగే వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలతో ఎన్నికల ప్రచార సన్నివేశాలను చిత్రకరించారు. ఈసందర్భంగా హిరో జీవా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనే సన్నివేశాలను చిత్రకరించారు. అలాగే రచ్చబండవద్ద భారీగా తరలి వచ్చిన కార్యకర్తలతో బహిరంగ సభ నిర్వస్తున్న సన్నివేశాన్ని చిత్రకరించారు. అనంతరం వేముల సరిహద్దు పొలాల్లో రైతుల సమస్యలు తెలుసుకుంటున్న సన్నివేశాలు,వేముల జిల్లా పరిషత్ పాఠశాల వద్దమెయిన్ రోడ్డులో ప్రచార రథంపై ఎక్కి పార్టీని గెలిపించాలని ప్రసంగించే సన్నివేశాలు చిత్రకరించారు. సినిమా షూటింగ్ ప్రారంభం అవడంతో పెద్దెత్తున ప్రజలు వచ్చి షూటింగ్‌ను తిలకించారు.అంత కు ముందు ఉదయం వేముల పురవీధుల్లో కైరా అద్వానీ(వైఎస్ భారతి జగన్ బార్య) హీరోయిన్ న పలు ఎన్నికల సన్నివేశలు చిత్రీకరించారు.ఈ యాత్ర -2 సినిమా షూటింగ్ ఉదయం 6 నుంచి రాత్రి7 వరకు వేముల లో జరిగింది.పెద్ద యెత్తున ప్రజలు వచ్చి షూటింగ్ ను తిలకించారు.ఈ షూటింగ్ లో వేముల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై దాడులు ఆపాలి

**కడప మేజర్ న్యూస్:**ఈరోజు కడప నగరంలోని పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా ఈరోజు అన్ని పార్టీల ప్రజాసంఘాలు భారీ సంఖ్యలో ర్యాలీ చేపట్టాయి కడప రవీంద్ర నగర్ నుంచి పాత బస్టాండ్ మీదుగా మరియు నాగరాజు పేట మీదుగ ఎన్టీఆర్ సర్కిల్ నుండి సెవెన్ రోడ్స్ వరకు దాదాపు 20000 మంది ప్రజలు అందరూ కలిసి కుల మతాలకు అతీతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనాలో ప్రజలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఇజ్రాయిల్ లాంటి దేశంల కు అమెరికా లాంటి దేశాలు




కుమ్ము కయడం తప్పు అని చెప్పి ఈ విషయంపై ప్రపంచ ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకొని ఈ సమస్యను సద్దుమణిగాతట్టుగా చేయాలని చెప్పి ప్రధానంగా డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ముస్లిం మైనార్టీ సోదరులు మరియు మత పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జేసియస్ క్లస్టర్ 1 ఇంఛార్జిగా కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని క్లస్టర్ వన్ జగనన్న సచివాలయ కన్వీనర్ గా నాలుగవ వార్డు కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ నియామకం అయ్యారు. అది నాయకత్వం ఇటీవల ప్రకటించినటువంటి సచివాలయ కన్వీనర్ల నియామకల్లో భాగంగా పులివెందులలోని నాలుగవ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ను మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాల కన్వీనర్లుగా నియమించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల్లో అటు సచివాలయ సిబ్బందిని ఇటు ప్రజలను సమన్వయపరచుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు మరియు ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలను ప్రజలు ఏ మేరకు లబ్ధి పొందుతున్నారో తెలుసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను మరియు పార్టీ లక్ష్యాలను ప్రజల ముందు ఉంచేందుకు మరింత కృషి చేసే విధంగా పార్టీ నియామకాలను చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీపరంగా మరిన్ని బాధ్యతలు నిర్వహించేందుకు తన వంతు పార్టీకి సేవ చేస్తానని తమకు అవకాశం ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరియు ఎంపీ అవినాష్ రెడ్డికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి , చైర్మన్ వరప్రసాద్,దేవి రెడ్డి శంకర్ రెడ్డి, ఏపీ సివిల్ సప్లై గంగాధర్ రెడ్డి మరియుఇతర అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు

## మోటార్ గది, తమల పాకు తోట ధ్వంసం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా రాజంపేటమండలం ఊటుకురు గ్రామం లోని నేషనల్ హైవే పక్కన ఆకు తోటలో జేసిబి తో రాత్రికి రాత్రే మోటార్ గది,తమల పాకు తోట ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం..చేశారుదీనితో నష్టపోయిన రైతు చెంగల్ రాజులబోదిబో మంటున్నారు 30 యేండ్ల నుంచి తమ అనుభవంలో ఉన్న భూమిని కబ్జా చేసేందుకు ఎవరో కుట్రలు చేస్తున్నారని రైతు ఆరోపణ.చేశారు కూల్చివేతే శిధిలాల వద్ద బాధిత కుటుంబ సభ్యులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ విషయం మీద సంఘటనా స్థలాన్ని రూరల్ ఎస్సై భక్తవత్సలం..పరిశీలించారు.



## పూరాతన ఆలయాల పునః నిర్మాణానికి అధిక ప్రాదాన్యత



**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పూరాతన ఆలయాల పునః నిర్మాణాని కి రాష్ట్ర ప్రభు త్వం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అధిక ప్రాదాన్యత ఇస్తున్నారు అని వైకాపా వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపురె ఒడ్డి, వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయ ణలు అన్నారు. శనివారం ఉదయం వేముల గ్రామ పంచాయితీ పరిధిలోని శేషన్నగారి పల్లె గ్రామంలో రూ40లక్షలతో నిర్మిస్తున్న రాయాలయ నిర్మాణానికి స్థానిక నాయకులు ప్రజలు గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు లతో కలిసి వైకాపా వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి,వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని ఆలయాలు శిధిలావస్థకు చేరుకున్న ఆలయాలను ఎండో మెంట్ నిధులతో ప్రభుత్వం పునః నిర్మిస్తుందన్నారు. ఇప్పటికే మండలం లోని అన్ని గ్రామాలను పునః నిర్మించిడం జరిగిందన్నారు. పురాతన ఆలయాల స్థానంలో నూతనంగ ఆలయాల నిర్మాణాలు చేపట్టడం వల్ల గ్రామాలలో కొత్త శోభను సంతరించుకు న్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హనుమంతు నాయుడు, నాగభూషణం, నాగేష్,రమణ రెడ్డి,బాబు, రవి, రామా నాయుడు, రామమోహన్ నాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడిని కలిసిన డిసిసి అధ్యక్షుడు

**రాయచోటి, మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన కదిరి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిసి కుల జన గణన ప్రకటించాలి. మహిళా రిజర్వేషన్లలో బీసీలకు పకోటా కల్పించాలంటూ శనివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సాగిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ను అన్నమయ్య డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ మర్యాదపూర్వకంగా కలిసి దుష్యాలువతో



సత్కరించి,బొకే ఇచ్చి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు రాయచోటి చెన్న కృష్ణ, పట్టణ అధ్యక్షుడుఖాదర్ ఖాన్, మహిళా కాంగ్రెస్ రాయచోటి తాలూకా అధ్యక్షురాలు రమణమ్మ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పేరు మార్చబడినది

**కడప వైయస్సార్ జిల్లా, పులివెందుల మండలం, గ్రామం మరియు పోస్ట్, టిటిడి కళ్యాణ మండపం, చెన్నారెడ్డి కాలనీ డోర్ నెం.1-3-543/6, లో కాపురముండు అరవీటి నారాయణరెడ్డి భార్య అరవేటి నీరజ (ఆధార్ నెం. 682122906427) అయిన నేను, వివాహం ముందు పొట్టేటి వెంకటసుబ్బమ్మగా పిలువబడినాను. అయితే నేను నా పేరును వివాహం జరిగిన తర్వాత అరవీటి నీరజగా మార్చుకొన్నాను. అప్పటినుంచి నేను అరవీటి నీరజగా పిలువబడుతున్నాను.**

# చంద్రబాబు బాగుండాలని ప్రత్యేక పూజలు



**చెన్నూరు మేజర్ న్యూస్:** టీడీపీ అధినేత చంద్రబాబునాయు డు ఆరోగ్యంగా, క్షేమంగా ఉండాలని స్కిల్ డేవలప్మెంట్ స్కామ్ కేసులో జైలులో ఉన్న చంద్రబాబు జైలు నుండి త్వరగా బయటికి రావాలని కోరుతూ చెన్నూరులోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జి.రామకోటి రెడ్డి ఆధ్వర్యంలో మండల టీడీపీ నేతలతో కలిసి గుడిలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జి.రామకోటి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక,మద్యం మాఫియాలపై ప్రభుత్వాన్ని నిలదీసినందుకే చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. ప్రజల కోసం పోరాడిన పాపానికి ఆయనపై అన్యాయంగా కేసులు పెట్టి జైల్లో పెట్టారన్నారు. ప్రజల తరపున పోరాడినందుకు చంద్రబాబు పై కక్ష కట్టి వ్యవస్థల్ని మెనేజ్ చేసి ఈ జగన్ ప్రభుత్వం జైలుకు పంపారని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జన్న, టిడిపి సీనియర్ నాయకులు ఆవుల శంకర్ రెడ్డి,సోమ శివ,కే వెంకటసుబ్బయ్య,శివ శంకర్ , గుణ,జి.పుల్లారెడ్డి,వెంకటేష్ యామల మణికంఠ ఆవుల పవన్ కుమార్ రెడ్డి,గోధుల శ్రీనివాసులు,సంజీవ్ పవన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో పాల్గొన్న జనసేన నాయకులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టువారిపల్లె,మదర్ మీర స్కూల్ సమీపంలో తిలక్ రోడ్డు నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని ప్రతిష్ట చేసిన ప్రభు,రాజశేఖర్ భాస్కర్ వీరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు జరుగుతున్నాయి.ఇందులో భాగంగా అమ్మవారిని ప్రతిష్ట చేసి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జి కిరణ్ రాయల్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ దుర్గమ్మ కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతుల ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,కుమార్,అర్జున, నాగ,జక్కేపల్లి మోహనకృష్ణ,లవన్న,గండికోట లోకేష్,చైతన్య,నవాజ్,జనార్దన్,నరేంద్ర,నరేష్, జాఫర్,రెడ్డి,జనసేన నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా సునీల్



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా భూపాలం సునీల్ ను ఆర్యవైశ్య కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ నాకిచ్చిన ఈ బాధ్యతను మరింత బాధ్యతతో కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, మహిళా మండలి అధ్యక్ష, ఉపాధ్యక్షులు గెలివి జయలక్ష్మి, చలపాటి మాధవి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో బంగారం చోరీ

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి బస్టాండ్ లో బంగారం ఉన్న బ్యాగు చోరీకి గురి కావడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.. టూ టౌన్ సమీపంలో కాపురం ఉంటున్న రూన్నీ రాణి స్థానికంగా ఓ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తుంది. దసరా సెలవులు కావడంతో తన స్వగ్రామమైన గాలివీడు కి వెళ్లేందుకు శనివారం ఉదయం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కు వచ్చి బస్ స్టాప్ వద్ద నిలబడింది. బస్సు ఎక్కే సమయంలో రూన్నీ రాణి హ్యాండ్ బ్యాగ్ ను దొంగలు చోరీ చేసుకుని పరారయ్యారు. వెంటనే బాధితురాలు టూ టౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు బస్టాండుకు చేరుకుని దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మొలకలచెరువుకు చెందిన చంద్రయ్య(48) అనాథగా ఉంటున్నాడు. తనకు ఎవ్వరూ లేకపోవడంతో ఎవరు ఏమి చెబితే వారి పని చేసి పెడుతూ వారు ఇచ్చే చిల్లరతో కావాల్సింది కొని తింటూ కాలం వెలదీస్తున్నాడు. ఈ క్రమంలో ములకలచెరువు సమీపంలో ఉన్న మర్రిచెట్టును చంద్రయ్య శనివారం మధ్యాహ్నం ఎక్కాడు. ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి మొలకలచెరువు 108 కు సమాచారం అందించారు వారు అందుబాటులో లేకపోవడంతో వెంటనే తనకల్లు 108 వాహనం రావడంతో అందులో బాధితున్ని చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా.. మూడుసార్లు 108 వాహనం రోడ్డుపై ఆగిపోయి మరమ్మత్తుకు గురయింది.



దీంతో క్షతగాత్రుడు 108 వాహనంలోనే మరింత అస్వస్థతకు గురయ్యాడు. వ్యయ ప్రయాసలతో స్థానిక అమ్మ చెరువు మిట్ట వద్దకు వచ్చిన 108 మరోసారి రోడ్డుపైనే ఆగిపోవడంతో 108లో ఆసుపత్రికి వస్తున్న చంద్రయ్యకు సకాలంలో వైద్యం అందకం 108 లోనే ప్రాణాలు వదిలేశాడు. ఘటనపై మూలకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జగనన్న పాలవెల్లువ పథకంలో భాగస్వాములైన రైతులకు దసరా పండుగ కానుక

## -జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** దసరా పండుగ కానుకగా... జగనన్న పాలవెల్లువ పథకం లో భాగస్వాములైన 4037 మంది రైతులకు... అమూల్ సహకార సంఘం వారు నగదు ప్రోత్సాహకాన్ని రైతుల బ్యాంకు అకౌంట్లకు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. సహకార రంగంలో పాల డైరీ లను బలోపేతం చేసే లక్ష్యంతో అంతర్జాతీయంగా పేరు పొందిన అమూల్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం 2020 డిసెంబర్లో జగనన్న పాలవెల్లువ పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా అమూల్ కేంద్రాలకు పాలు పోస్తున్న అర్హులైన ఎంతోమంది రైతులకు అమూల్ సహకార సంఘం వారు నగదు ప్రోత్సాహకాన్ని ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జగనన్న పాలవెల్లువ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని, ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది రైతులు అమూల్ కేంద్రాలకు పాలు పోస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గతంలో కంటే ఎక్కువ లాభాన్ని గడిస్తున్నారని తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో 4037 మందికిగాను దాదాపు 65 లక్షల రూపాయలను అమూల్ సహకార సంఘంవారు నగదు ప్రోత్సాహకం ఇచ్చారని పేర్కొన్నారు. అక్టోబర్ 2022 నుంచి సెప్టెంబర్ 2023 వరకు 182 రోజుల కంటే ఎక్కువ




రోజులు పాలు పోసిన వారు దీనికి అర్హులని, ఎన్ని లీటర్లు అయితే పాలు పోస్తారో అన్ని లీటర్లకు లీటరుకు 50 పైసల చొప్పున ప్రోత్సాహకం ఇచ్చారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ పండుగ సందర్భంగా అమూల్ వారు విడుదల చేసిన నగదు ప్రోత్సాహకం పొందిన రైతులందరికీ అభినందనలు తెలిపారు. జగనన్న పాలవెల్లువ పథకాన్ని రైతులందరూ వినియోగించుకొని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ మాట్లాడుతూ అమూల్ ద్వారా నగదు ప్రోత్సాహకం పొందిన రైతులందరికీ అభినందనలు తెలిపారు. పాడి పశువుల ద్వారా జీవనం సాగించే వారికి పశు కిసాన్ క్రెడిట్ కార్డుల సౌలభ్యం ఉందని, ఈ సౌలభ్యాన్ని రైతులు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.

# అన్నపూర్ణ దేవి అలంకారంలో వాసవి మాత



**వల్లూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వల్లూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో (అమ్మవారి శాల)లో శనివారం వాసవి మాత అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు, మహిళా భక్తులు వాసవి మాత నామస్మరణతో ఆలయం ఓరెత్తింది దేవాలయంలో రైతే రాజుగా చూపిస్తూ మహిళలు వేసిన ముగ్గు ఆకట్టుకుంది, రంగురంగుల పుష్పాలతో అలంకరించిన వాసవి మాత అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారు రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని దీవించినట్లుగా ఇక్కడ కొలువై ఉంది.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి 15వేల రూపాయల చెక్కును పఠాన్ నజీర్ ఖాన్ ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపేదల పక్షాన నిలిచిన ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని, పేదలకు సహాయం చేయాలని దృఢ సంకల్పంతో పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి,జడ్పిటిసి ఇస్మాయిల్,అగ్రి అడ్వైజరి చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి,సొసైటీ చైర్మన్ బలరాం రాజు, పెద్దినేని కాలువ ఉపసర్పంచ్ రఫిక్, కో ఆప్షన్ నెంబర్ కలీం, ఎక్స్ ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి (బాబు) చింటూ రెడ్డి,పాపన్న గారి పల్లి బాబు రెడ్డి, మండల వైసీపీ నాయకులు మాన్యం వారి పల్లి నరసింహారెడ్డి, ఈడిగపల్లి హరి, బీసీ యువ నాయకులు సురేష్, చెరుకు వాళ్ళ పల్లి రమణ, అశోక్, మల్లికార్జున, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో ఏనీ టైం మనీ మోడల్

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలం దొండ్లవాగు గ్రామంలో ఫార్మర్ సైంటిస్ట్ నీలావతి 30 సెంట్లులో ఎటిఎం మోడల్ వేయడం జరిగింది. మోడల్ ఉద్దేశం ఏనీ టైం మనీ మాడల్ ఆకుకూరల్లో కొత్తిమీర,పాలకూర,చుక్కకూర, గోంగూర, కాయగూరలు మిరప, టమోటా,బెండ గోరుచిక్కుడు,బెండ,చిక్కుడు, గడ్డ జాతిముల్లంగి, క్యారెట్లు, బీట్రూట్, తీగజాతి సొర, బీర, కాకర పెట్టించడం జరిగింది.ఈ మోడల్ లో రైతుకు నిరంతరం ఆదాయం వచ్చేలా ప్లాన్ చేసి పెట్టించినామని మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. మెంటల్ ఉమాదేవి మాట్లాడుతూ ఈ మోడల్ వలన రైతుకు ఆకు కూరల నుండి15 రోజుల నుంచి ఆదాయం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ జయనాయక్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, రమణయ్య, రవి, శోభారాణి, గంగ భవాని, సుశీల పాల్గొన్నారు.



# అత్యుత్తమ సేవలు అందించే మార్కెట్ యార్డ్‌గా పులివెందులను తీర్చిదిద్దుతాం

## -మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మార్కెట్ యార్డులో 25 టన్నులతో ప్రారంభం అయినటువంటి చీనీ కాయల కొనుగోలు నేడు దినదినాభివృద్ధి చెందుతూ 300 టన్నుల చీనీ కాయల క్రయ విక్రయాలు జరపడం శుభసూచకమని రైతాంగ సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుండి మార్కెట్ యార్డ్ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతోందని వీరందరి సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే అత్యుత్తమ సేవలు అందించే మార్కెట్ యార్డ్‌గా పులివెందులను తీర్చిదిద్దేందుకు శక్తికి మించి పని చేస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్



చిన్నప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పత్రికా ముఖంగా మార్కెట్ అభివృద్ధి పనుల గురించి తన అనుభవాలను పేర్కొం



టూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,ఎంపీ అవినాష్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ మరియు పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ సిబ్బందితో కలిసి 25 టన్నులతో మొదలై నేడు 300 టన్నుల చీనీకాయల కొనుగోలు జరపడం మంచి పరిణామమని, రైతాంగ సంక్షేమానికి అధిక సంఖ్యలో ప్రాధాన్యతను కల్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నటువంటి వైయస్సార్సీపి ప్రభుత్వంలో తనవంతు పాత్ర వహించడం మిక్కిలి సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. మనకు సమీపంలో గల అనంతపురం మార్కెట్ యార్డ్ కన్నా పులివెందులలోనే అధిక మొత్తంలో రైతాంగం లాభాలు పొందడం జరుగుతోందని ఇదే క్రమంలో మార్కెట్ యార్డును అభివృద్ధి పరిచేందుకు మరింత కృషి చేస్తామని ఈ అవకాశాన్ని కల్పించినటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి, వైయస్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాల వెల్లువ

## గడపగడపలో వైయస్.మనోహర్‌రెడ్డికి మంగళహారలతో ఘన స్వాగతం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాల వెల్లువ జరుగుతోందని గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా వార్డు ప్రజలు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. వాటిలో భాగంగాశనివారంపార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యం లో పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని పెద్ద కొండప్ప కాలనీసచివాలయం పరిధిలోని సాయి బాబా మందిరం నగరి గుట్ట తదితర ప్రాంతాల లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సచివాలయాల ప్రాంతాలలోని వీదుల్లోని ప్రతి ఇంటి గడప కు వెళ్లి ప్రతి ఒక్కరి కుటుంబానికి జగనన్న ప్రభుత్వం లో జరిగిన మంచిని వైఎస్ మనోహర్ రెడ్డి ప్రజలకు తెలియచేశారు,అలాగే భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి అవినాష్ రెడ్డికి మద్దతుగా నిలవాలని ప్రజలకు తెలియచేశారు, కార్యక్రమం లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా పరిష్క రించడం జరిగింది, కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ ,సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,వైస్‌చైర్మన్ హఫీజ్,ఓతూరు రసూల్, జెసియస్ ఇంఛార్జులుచంద్రమౌళి, పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ లక్ష్మి ప్రసన్న, కోడి రమణ, సిద్దయ్య,డానియల్ ,రవి, రజియా, గుల్జార్, కో ఆప్షన్ చంద్రమౌళి వైఎ స్సార్సీపీ నాయకులు వీరా రెడ్డి, పద్మనాభరెడ్డి, కృష్ణ,రవి,సుభాష్‌మెకానిక్‌శేఖర్,శ్రీరాములు,నాయుడు,సంపత్,ఓబులేసు వైఎస్సార్సీపీయూత్ మహి, యొహన్ ,భాష, విష్ణు, హర్ష, మహేష్ వైఎస్ ఆర్సీపీ నాయకులు,శానిటేషన్ అధికారి మురళి టౌన్‌ప్లానింగ్‌అధికారిఅజయ్,ఎయస్ ఐ. మిడుతురు చంద్రశేఖర్ , కార్య కర్తలు, అభిమా నులు, మాజీకౌన్సిలర్‌లు,బూత్ కమిటీ వారు, సచివాలయ కన్వీనర్ లు,గృహ సారధులు, మెప్మా సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గడపగడపకు మన ప్రభుత్వంకార్యక్రమం



**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం పుల్లంపేట మండలం పివిజి పల్లి గ్రామ సచివాలయ పరిధిలోని కొండంపల్లి అరుంధతివాడ నందు జగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల నుంచి వస్తున్న విన్నతులను, సమస్యలను అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కార దిశగా చర్చిస్తూ, పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలిస్తున్న పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి ,ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, మల్లికార్జున రెడ్డి,చొక్కా రెడ్డి, సూరిబాబు, నరసింహులు, శివ, తాసిల్దార్ నరసింహాకుమార్ , ఎంపీడీవో రఘురాం, సచివాలయ అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి విశేషాలంకరణ



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని విశేష అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు భక్తి శ్రద్ధలతోఅభిషేకం, అర్చన, మహా మంగళ హారతులు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి అందరినీ ఆకట్టుకునేలా అమ్మవారి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.

# నాగదేవత అలంకరణలో అమ్మవారు

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రం లో శనివారం దసరా నవరాత్రి ఉత్స వాల సందర్భంగా స్థానిక పిటీఎం రోడ్డులో వెలసిన శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి ఆలయం లో అమ్మ వారికి నాగదేవత అలంకరణ చేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఆల యానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జర్మన్ యూనివర్సిటీ వారి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పొందిన ఇందాదుల్లా



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్యజిల్లా పీలేరు మండలం నూర్ బాష రాష్ట్ర దూదేకుల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందాదుల్లా సేవలు గుర్తించి జర్మన్ యూనివర్సిటీ యాజ మాన్యం పెద్దలు చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పొందారు. భూషణ్ క్రిస్టియన్ యూనివర్సిటీ ఫారిన్ స్టడీస్ వారు కోయంబత్తూరు సిఏజి ప్రైడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఇందాదుల్లా చేసిన సామాజిక సేవలు, కార్యక్రమాలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారని, ఇందాదుల్లా చరవాణి ద్వారా కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను చేసిన సేవలకు గుర్తించి గౌరవడాక్టరేట్ పొందడం, నన్ను ఈస్థాయికి తీసుకోరావడం ఆనందంగా ఉందని, మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతానని అన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** దేవి నవరాత్రుల సందర్భంగా మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి దంపతులకు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివ ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో అమ్మవారిశాల వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ దారిశావరహాలు సునీల్ కుమార్ కోశాధికారి ఏలిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.



# దసరా నవరాత్రులు సందర్భంగా ప్రత్యేక పూజలు



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ అమ్మవారి శాలలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అందుకున్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యేడాక్టర్‌సుధ,మున్సిపల్‌చైర్మన్‌వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకులు బంగారు శీనయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులుజిసుందర్‌రామిరెడ్డి,వైఎస్ఆర్సిపికడపజిల్లాఉపాధ్యక్షులు యద్దారెడ్డి, అమ్మవారి శాల అధ్యక్షుడు కే వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

– ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని సచివాలయం3లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండి ఆంధ్రప్రదేశ్ ను సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చూడాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమాన్ని సచివాలయ విలేజ్ క్లినిక్ అర్బన్ క్లినిక్ల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగామందులుఇవ్వడం జరుగుతుంది అన్నారు ఇక్కడ నయం కానీ జబ్బులను వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యశ్రీ ద్వారా వారికి ఉచితంగా



వైద్యంఅందించడమేజగనన్న ప్రభుత్వ లక్షమన్నారు విద్య వైద్య వ్యవసాయ మరియు మహిళ సాధికారతకు పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి మండల ఉపాధ్యక్షులు సీఎం భాష ఎంపిటిసిలువార్డు మెంబర్లు రాళ్లపల్లి నరసింహులు నాయుడు హబీబ్ భాష మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్‌ఎంపీడీవోపద్మనాభ రావుఈవో వెంకట సుబ్బయ్య సచివాలయ సెక్రటరీ చెన్నకేశవరెడ్డి ఐసిడిఎస్‌సూపర్వైజర్లుటీచర్లు ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు

# ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే జగనన్న లక్ష్యం

– మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి

**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని గుంతపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, కంటి వైద్య డాక్టర్ హుస్సేనయ్య వైఎస్ఆర్సిపి పుత్త శ్రీరాములు డాక్టర్లు విచ్చేసి అనంతరం మాట్లాడుతూ పేదలకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని చైర్మన్ అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నవరత్నాల పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేసిందని తెలిపారు ఎక్కడ లేని విధంగా ఆరోగ్య సురక్షను ప్రవేశపెట్టి వైద్యం చేయించుకోలేని వారికిఉచితంగావైద్యంనిర్వహించిఉచితంగామందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఇంటి వద్దకే డాక్టర్లు వచ్చి పరీక్ష చేసి ఉచితంగా మందులు అందజేస్తారని కూడా తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామ్మోహన్, ఈఎన్టి డాక్టర్ మహేష్, జనరల్ డాక్టర్ తేజస్విని, ప్రత్యేకడాక్టర్లు,వైద్యసిబ్బంది అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు, ఏఎన్‌ఎంలు ఆశా వర్కర్లు 104స్టాఫ్, సచివాల సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు



# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం

– వైసిపి నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి – తహసిల్దార్ రమాకుమారి


ఆరోగ్య కిట్టులు పంపిణీ చేస్తున్న తహసిల్దార్ రమాకుమారి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందుతుందని వైఎస్ఆర్సిపి నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభ రెడ్డి, తహసిల్దార్ రమాకుమారి లు పేర్కొన్నారు. శనివారం చిన్నసింగనపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ నంద్యాల మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు పద్మనాభ రెడ్డి, తహసిల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష అనే మహత్తర మైన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, ఇలాంటి శిబిరంపేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించే అవకాశం ఈ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సాధ్యమవు తుందని, ఇలాంటి ఉచిత వైద్య కార్యక్రమాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసు కొని ఆరోగ్య వంతులుగా వుండిరాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా సాధించవచ్చని తెలిపారు. ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి, రిమ్స్ హాస్పిటల్ నుంచి ప్రత్యేకంగా వచ్చిన వైద్యులు డాక్టర్ దేవి రెడ్డి శ్రీధర్ రెడ్డి డాక్టర్ దీప్తి పాల్గొని వచ్చిన వారందరికీ పరీక్షలు నిర్వహించారు. అలాగే కంటి వైద్య నిపుణులు డాక్టర్ చంద్రమౌళి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. 504 మందికి ఉచిత వైద్యం నిర్వహించారు. గత పది రోజుల నుంచి చిన్న సింగన పల్లె సచివాలయ పరిధిలోని గ్రామాల లోని ఇంటింటికి వెళ్లి జగనన్న సురక్ష యాప్ ద్వారా సచివాలయ సిహెచ్ఓ హరి చందన, సచివాలయ ఏఎన్ఎం తులసి కుమారీ లు షుగర్, బిపి, మలేరియా వంటి వ్యాధులను పరీక్షలు నిర్వహించి టోకెన్లను అందజేశారు. అనంతరం జగనన్న ఆరోస్యురక్ష కిట్లను పంపిణీచేయడం జరిగింది. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నాగేంద్రబాబు, సచివాలయ కన్వీనర్ నారుపల్లె వెంకటసుబ్బారెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు ఓబులేసు, ఆనందరావు, విఆర్వోలు రూతమ్మ,జమాల్బాషా,104 సింబంది, సచివాలయసిబ్బంది మునిశేఖర్, రామకళ, గంగా ఈశ్వరి, రవీంద్ర,సురేంద్రనాద్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పరీక్షలు చేస్తున్న డాక్టర్ రోషిణి

# భారతీయ సంస్కృతి,సంప్రదాయ విలువలకు ప్రతీక ఆర్యవైశ్యులు

– ఆర్యవైశ్య సంఘంచే ఎల్లంపల్లి ప్రశాంత్‌కు ఘనసన్మానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఎల్లంపల్లి ప్రశాంత్ ను మదనపల్లె ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం అనంతరం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిఆలయంనందుశనివారంఅధ్యక్షులు ఓం ప్రకాష్,సెక్రటరీ సతీష్, కోశాధికారి గిరిధర్,ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రూపేష్ ఆద్వర్యంలో దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆర్య వైశ్యులు అన్నిరంగాలలోరాణించాలనిఅందుకుతమవంతుప్రోత్సాహంఎల్ల ప్పుడూ వుంటుందనిఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రకటించారు. అనంతరం ఎల్లం పల్లి ప్రశాంత్‌మాట్లాడుతూఆర్యవైశ్యులుదేశంలోఆర్థిక ప్రగతికి సహకారం ఇస్తూ, భారతీయ సంస్కృతిని,సాంప్రదాయాలను,విలువకాపాడేందుకుకృషి చేస్తూ ప్రగతికిదోహదపడుతున్నారనికొనియాడారు. ప్రపంచశక్తిగాదేశాన్ని మలచ డంలో బిజెపిపాత్రఎంతోవుందని ప్రతిఒక్కరూ బిజెపిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

– వారి ఆసియా సాధన కోసం కృషి చేద్దాం..



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేని వంటూ వన్ టౌన్ సీఐ మహబూబ్ బాషా, తాలూకా సీఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం పోలీసుఅమరవీరులసంస్మరణదినోత్సవాన్నిపురస్కరించుకుని స్థానిక జ్ఞానాంబికడిగ్రీకళాశాలలోఅవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసు అమరవీరుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో కలసి పోలీసులు పట్టణంలో పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ టౌన్ బ్యాంకు సర్కిల్, బెంగుళూరు బస్టాండు, మల్లికార్జున సర్కిల్, ఆర్టీసీ బస్టాండు వరకు సాగింది. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ... పోలీసు అమం´వీరుల మరణంవారిదేహాలకేకానీత్యాగాలకు కాదన్నారు. సూర్యచ ంద్రులు ఉన్నంత వరకు పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేని వంటూ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత రాటకొండ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భవ వైద్య సేవలు వినియోగించుకోండి



**తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ కార్యక్రమం ద్వారా ప్రజలు వైద్య సేవలు పొంది దీర్ఘాయువు పొందాలని మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. ప్రతి శనివారం జరిగే ఆయుష్మాన్ భవ వైద్య సేవలకు సుమారు 250 మంది రోగులు హాజరయ్యారు. వారికి మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య తో పాటు గైనకాలజిస్ట్ డాక్టర్ తేజస్వి రోగులకు పలు రకాల రక్తపరీక్షలు చేయించి వైద్య సేవలు అందించారు. 32 మంది రోగులను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మేజర్ ఆపరేషన్ల కోసం తిరుపతికి తరలించి మైనర్ ఆపరేషన్లు ఇక్కడే నిర్వహించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని నిరుపేద రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లరాదని ప్రభుత్వం కల్పించిన ఆయుష్మాన్ భవ ద్వారా రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం చేయించుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని హితవు పలికారు. ప్రతి వారం జరిగే ఆయుష్మాన్ భవ వైద్య శిబిరంలో మెరుగైన చికిత్సలు చేయించుకోవాలని ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రోగులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట విస్తృత స్థాయి సమావేశంలో బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం నాడు మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయం నందు రాష్ట్రంలోని ముఖ్య నేతలతో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ టిడిపి ఇంచార్జీలు ప్రజల్లోఎల్లవేళలాఅందుబాటులోఉండి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ 'బాబుతో నేను' అనే కార్యక్రమం ద్వారా రాష్ట్ర మంతటా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అలాగే అన్ని నియోజకవర్గాల్లో "ఓటర్ వెరిఫికేషన్, బాబుతోనేనుభవిష్యత్‌కుగ్యారెంటీ"కార్యక్రమాల్నినిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ పొలెట్ బ్యూరో సభ్యులు అన్ని నియోజకవర్గాల ఇన్చార్జీలు, పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, రాష్ట్ర పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సారాయి అమ్ముకొని దానితో వచ్చిన డబ్బులతో ప్రజాసేవ చేస్తున్నామంటే ఎలా జగన్

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఒంటిమిట్ట మండలం లో కార్యకర్తల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల పార్లమెంటు జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సారాయి అమ్ముకొని దానితో వచ్చిన డబ్బులతో ప్రజాసేవ చేస్తున్నామంటే ఎలా జగన్ గారు ఎన్నికల ముందర మీరు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ఏమి ఒకసారి గుర్తు చేసుకోండి నేను అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యనిషేధం అమలుపరుస్తానని చెప్పిన మీరు మాట తప్పి మడమతిప్పి నాసిరకం ముందు అమ్ముతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం వ్యాపారం చేయడం దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే మరి ఎక్కడ ఇలాంటి పరిస్థితి లేదు అలాగే మీరు ఒక క్వార్టర్ చీప్ తయారు చేయడానికి 15 రూపాయలు ఖర్చు అయితే మీరు దాదాపు 250 రూపాయలు ఒక కోటర్న్ అమ్ముతూ ప్రజల యొక్క కష్టాన్ని దోచుకోవడమే కాకుండా వారిని అనారోగ్యం పాలవుతూ వారి కుటుంబాల నాశనం అవ్వడానికి మీరు మా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి డిమాండ్ చేసినట్టుగా మీరు మద్యం తయారీ దారుల పేర్లు బయటపెట్టే ధైర్యం ఉన్నదా సిబిఐ ఎంక్వైరీకి మీరు సిద్ధంగా ఉన్నారా రాష్ట్రంలో ఒక సర్వే ప్రకారం జాతీయ సగటున 23 శాతం మంది మద్యం సేవిస్తున్నారు ఈ రాష్ట్ర జనాభా ఐదు కోట్ల అయితే సుమారు 80 లక్షల మంది మద్యం సేవిస్తున్నారు ఒక్కొక్క తలపైన రెండు వందల రూపాయలు ఆదాయం వస్తే రోజుకి ఎంత ఆదాయం వస్తున్నది నెలకి ఎంత ఎన్ని లక్షలు వస్తున్నది సంవత్సరానికి ఎన్ని కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నది ఈ డబ్బంతా ఎక్కడికి వెళుతున్నది మీరు ప్రజలకు సమాధానం చెప్పాలి రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమైనాయి ఏ ఒక్క వర్గం ప్రజలు సంతోషంగా లేరు రాష్ట్రంలో రైతులు నిరుద్యోగులు మహిళలు యువకులు అందర్నీకూడా మీరు ఎన్నికల ముందర మభ్యపెట్టే వాగ్దానాలు కురిపించే అధికారంలోకి వచ్చి అందర్నీనట్టేట ముంచారు మిమ్మల్ని సాగనం పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు మీ ప్రభుత్వాన్ని కోకటవేలతో దించి వేయడానికి ప్రజలు సన్నద్ధమై ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు బిజెపి మండల కార్యదర్శి సుబ్బరామయ్య బిజెపి రాజంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకుడు పోతుంగుంట రమేష్ నాయుడు

# విజయచాముండేశ్వరి దేవి దసరా మహొత్సవ ఆహ్వాన పత్రిక అందుకున్న మండిపల్లి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక సంజీవనగా కాలనీ లో ఉన్న మండిపల్లి భవన్ లో మాసాపేట గ్రామం, పాత రాయచోటి లో వెలిసిన తోపు గంగమ్మ దేవస్థాన ఆలయ కమిటీ వారు శ్రీ విజయ చాముండేశ్వరి దేవి(తోపు గంగమ్మ) దేవస్థానం శరన్నవరాత్రి దసరా మహొత్సవ ఆహ్వాన పత్రికను శనివారం రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మెడలో పూలమాల వేసి, షాలువ తో సన్మానించి అమ్మవారి మహొత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.


ఆహ్వాన పత్రిక అందుకుంటున్న మండిపల్లి



## జననేత మానస పుత్రిక.. జగనన్న ఆరోగ్య సురక్ష

– జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి– ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు అందుకోవాలి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** జననేత, రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మానస పుత్రిక.. జగనన్న ఆరోగ్య సురక్ష అని జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి కొనియాడారు. శనివారం స్థానిక 7వ సచివాలయ పరిధిలోని జడ్పీ హైస్కూల్ నందు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ మరియు ప్రజాప్రతినిధులతో ఆయన కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం ప్రత్యేక వైద్య నిపుణులచే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలన అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. జన సంక్షే మమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన.. రామ రాజ్యాన్ని తలపిస్తోందన్నారు. దివంగత వైఎస్ఆర్ పేద వర్గాల కోసం ఆరోగ్యశ్రీ, 108, 104 ద్వారా నాణ్యమైన, అధునాతనమైన, మెరుగైన వైద్య సేవలు అందించగా, సిఎం జగన్ అందుకు అనుగుణంగా పేద ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వద్దకే ప్రత్యేక వైద్య నిపుణులచే మెరుగైన వైద్య సేవలు అందించడం శుభపరిణామన్నారు. అలాగే జగ నన్న కాలనీలు ఏర్పాటు చేసి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను సాకారం చేశారన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూర్చే విధంగా సుపరిపాలన సాగుతోం దన్నారు. గ్రామ సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ, హెల్త్ క్లీనిక్ లు, ఆర్బికే కేంద్రాలు, మహిళాభివృద్ధి, సంక్షేమానికి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ తదితర అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో జగనన్న పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడమైంద న్నారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు అందుకుని సుభిక్షంగా ఉండాలన్నదే సిఎం జగన్ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి సోమ శేఖర్ రెడ్డి, ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా, ఎంపిటిసి భారతీ, వార్డు సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, సచివాలయ ఉద్యోగులు, సచివాలయ కన్వీనర్లు ముత్యాల రమేష్ బాబు, చిలకల ప్రసాద్, స్పెషలిస్ట్ వైద్యులు లక్ష్మిప్రియ, మమతప్రియ, పూజిత, ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతవిద్య తెలుగుదేశం హయాంలోనే



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వం చేపట్టిన నాడు–నేడు కార్యక్రమంలో సగం వరకు పాఠశాలలు మాత్రమే అభివృద్ధి చెందడం, మిగిలిన చోట్ల మెరుగైన సౌకర్యాలు లేకుండా పోవడం, తరగతి గదుల కొరతతో విద్యార్థులు యిబ్బందులు పడుతుండడం, అటెండర్లు, భోదనేతర సిబ్బంది లేకపోవడంతో ఉపాధ్యాయులే పడుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల కొరతను తీర్చవలసినబాధ్యతయా ప్రభుత్వానిదేనని, జాతీయ లాక్ డౌన్ తర్వాత పాఠశాలలు ఎదు ర్కొన్న యి బ్బందులు అలాగే వున్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించాలని, ఈ వైసిపి ప్రభుత్వ దురాగతానికి గురైఅక్రమంగా పెట్టిన కేసులో అరెస్టయిన చంద్రబాబునాయుడుసంపూర్ణ ఆరోగ్యంతో నిర్దోషిగా విడుదల కావాలని పట్టణ నంద మూరి యువసేవా సమితి ఆధ్వర్యంలో వరుసగా42వరోజు స్థానిక అనిబిసెంట్ పురపాలక పాఠశాల నందలి తెలుగుదేశంపార్టీ హయాంలో జరిగిన శతాబ్ది ఉత్సవాల స్థూపం దగ్గర బాబు తోనే మేము అంటూ ప్ల కార్డుల(ప్రకటనా పత్రాలు)తో నిరసన తెలియజేసిన యీ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య,కడపపార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెం టరీ తెలు గుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువ సేవాసమితి కార్యదర్శి గంగుల కృష్ణచైతన్యరెడ్డి, నందమూరియువసేవాసమితి అధ్యక్షుడు గోమేధి కమ్‌సుదర్శన్,తెలుగుదేశంపార్టీలీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రప్పయాదవ్‌గొన్నారు.



## ఘనంగా మనభూమి మనదేశం కలశ యాత్ర

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** దేశ రక్షణ కోసం ప్రాణతాగం చేసిన వారిని స్మరించుకోవడం ప్రజలు వారికిచ్చే గౌరవం అని నెహ్రూ యువజన కేంద్ర జిల్లా అధికారి మణికంఠ పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లి మండల సభ భావనం లో మనభూమి..మనదేశం కలశ యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కేంద్ర జిల్లా అధికారి మణికంఠ మాట్లాడుతూదేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించుకునేందుకు కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ మేరీ మట్టి.. మేరా దేశ్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు.ప్రతి గ్రామం నుంచి మట్టి సేకరించి దేశ నిర్మాణం లో అన్ని గ్రామాల భాగస్వామ్యం చేయడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యంతో అన్నారు.ఈ అమృత కలశాలలో సేకరించిన మట్టితో ఢిల్లీలో ప్రధాన మంత్రి అమృత వాటిక ఏర్పాటు చేస్తారని తెలి పారు.దేశం కోసం మరణించిన ,జీవించిన అజ్ఞాత స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవల న్నారు.అలాగే దేశం కోసం పని చేస్తున్న జవాన్లను స్మరించు కోవలన్నారు. మాజీ జవాన్లు అయిన వెంకట్రా మిరెడ్డి, రమణా రెడ్డి ని సన్మానించారు.ప్రతిఒక్కరూ దేశం కోసం జీవించాలని అన్నారు.ఈకలశ యాత్రలో మట్టి కలశాలను, భారత జాతీయ జెండాలను చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమం లో ఎంఈఓ చక్రి నాయక్ మండల అభివృద్ధి అధికారి వెంకట్రామిరెడ్డి,శ్రీ వెంకటేశ్వర యూత్ డేవెల్ప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర, యువజన కార్యకర్తలు బాలాజీ, రంజిత్,నరేశ్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది,వెలుగు సిబ్బంది,ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ నిమర్యాదపూర్వకంగా కలసిన ముక్రం చాన్

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** శనివార మంగళగిరి ఆఫీసులో పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ రాజం పేట పార్లమెంట్ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముఖరం చాన్, రాబోయే ఎన్ని కలలో విషయం మీద చర్చలు జరిగాయని తెలిపారు

## పోలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీఅసెంబ్లీఇంచార్జ్‌మలిశెట్టివెంకటరమణఆదేశాలమేరకు పోలిశెట్టి శ్రీనివా సులు ఆధ్వర్యంలోశనివారం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన వీర మహిళలకుదసరా పండుగ సందర్భంగా చీరలు పంచారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు ఆచారి వీరయ్య, జనసేన వీర మహిళలు రజిత , జడ్డ శిరీష పాల్గొన్నారు.

## టిడిపి సర్వసభ్య సమావేశంలో పంతగాని

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజధాని మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో విస్తృత స్థాయి రాష్ట్ర పార్టీ సమావేశంలో రైల్వే కోడూరు టిడిపి యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ తెలిపారు.అదేవిధంగా ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు బొక్క సం సునీల్, సూర్య ప్రకాష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటలో సస్యరక్షణలు చేపట్టండి

– మండల వ్యవసాయ అధికారి సరస్వతి..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** పంట సాగులో సస్యరక్షణలు చేపట్టి వరి పంటలో రైతులు మంచి దిగుబడులు సాధించాలని కమలాపురం మండల వ్యవసాయఅధికారినిఎం.సరస్వతి పేర్కొన్నారు, శనివారం మండల పరిధిలోని టీ.చదిపిరాళ్ల గ్రామంలో వరి పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏవో సరస్వతి రైతులకు వరి పంట సాగులో ఆకునల్లి కంకి నల్లి పురుగుల నివారణకు ప్రొఫార్ జైట్1.5 ఎం ఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు, పంట పర్యావరణ పరిశీ లననువివరించారు,మీటర్‌లోమిత్రశత్రుపురుగులను లెక్కించి తద్వారా నివారణచర్యలుచేపట్టాలన్నారు,పకృతి వ్యవసాయ సిబ్బంది పంచగవ్య తయా రీ విధానాన్ని వివరించారు, దీనివల్ల మొక్క పెరుగుదలకు పురుగు నివా రణకుఉపయోగపడుతుందన్నారు,3లీటర్లుపంచగవ్య 100 లీటర్ల నీటిలో కలిపిపిచికారిచేసుకోవాలనిసూచించారు, ఈ పొలంబడి కార్యక్రమంలో గ్రామ వ్యవసాయసహాయకులుమమత,వెంకటకృష్ణ రైతులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ఆశయం

పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రం లోని ప్రతి ఒక్కరి ఆరోగ్యమే రాష్ట్ర ప్రగతికి ఆలంబన అని నమ్మి మన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం వెంకటాపురం సచివాలయం పరిధిలో స్థానిక బాకరాపురం జయమ్మ కాలనీ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వివిధ రకాల వ్యాధుల నిపుణులు అయిన వైద్య బృందం చే పరీక్షలు నిర్వహించి రోగులకు కావలసిన మందులు పంపిణీ చేయడం జరిగింది . కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ లు బోగ్గిటి పురుషోత్తం డేనియల్,దాసరి చంద్రమౌళి,విజయ్ నాయుడు ఆధ్వర్యం లో జరిగిన. ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ శ్రీవరప్రసాద్ ,సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి హాజరు అయి పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ కోడి రమణ ,వైసీపీ కార్యకర్తలు డేనియల్ బాబు,కమిషనర్ నరసింహారెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి,సచివాలయం సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది ,వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియంలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

– మొదటి బహుమతి కైవసం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) రంగంలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరము చదువుతున్న ఎల్.సాహితి,పి. పూజితజి.థోరణిలు చెన్నైలోని సవేట యూనివర్సిటీలో జరిగిన జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియంలో ప్రతిభ కనపరచి మొదటి బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ పోటీలలో నిర్వహి ంచిన పరిశోధన పత్ర సమర్పణలో మొదటి బహుమతి పొందినట్లు ఆయన అన్నారు.మెషిన్‌లెర్నింగుపైఇచ్చినపరిశోధనపత్రవివరణపోటీలలోఈ బహు మ తిలభించినట్లు,విద్యార్థులకుఎన్.కోమల్ కుమార్,అసిస్టెంట్‌ప్రొఫెసర్‌మెంటా రుగావ్యవహరించినట్లుఆయనఅన్నారు.గెలుపొందినవిద్యార్థులనుకళాశాల కరె స్పాండంట్‌డాక్టర్‌ఎన్.విజయభాస్కర్‌చౌదరి,ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌కీర్తినాదెళ్ల,విభా గాధిపతిడాక్టర్‌కుసుమ,అధ్యాపకులువిద్యార్థులుఅభినందనలు తెలియజేశారు.



## 29వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఓ వరం లాంటిదని మదన పల్లె ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా పేర్కొన్నారు. శనివారం 29వ వార్డులో కౌన్సిలర్ బొమ్మాడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవాజ్ బాషా హాజర య్యారు. ముందుగా కౌన్సి లర్ రామకృష్ణారెడ్డి ఇతర కౌన్సిలర్లు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధా న్యతనిస్తున్నారన్నారు. ప్రజలను వ్యాధుల భారి నుండి రక్షించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ ద్వారా 3వేలకు పైగా జబ్బులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం అంద జేయడం జరుగుతుంద న్నారు. ప్రజల శ్రేయ స్సు కోసం ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారని కొనియాడారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజల ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి మరోసారి అండగా నిలవాలని కోరారు. అనంతరం కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఇక ఎమ్మెల్యే నవాజ్ బాషా మదనపల్లె మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని, ఇందుకోసం తగినన్ని నిధులు కేటాయిస్తున్నారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ అనంత మునిశేఖర్, కౌన్సిలర్లు ఎస్.వి.రమణ, రామిశెట్టి శివయ్య, సుధాకర్, భాను, రహీం, శ్రీనివాసులు, రేణుకమ్మ, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం

**కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.**

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా

**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజక వర్గం వీరబల్లి మండలం గడికోట గ్రామం నందు వైయస్ఆర్సీపీ నాయకులు రాజీవ్ రెడ్డి  ఆహ్వానం మేరకు వారి స్వగృహం నందు వారి కుమారుడి మొదటి పుట్టినరోజు సందర్భంగా రాజంపేట శాసనసభ్యులు  మేడా వెంకట మల్లికార్జున్‌రెడ్డిపాల్గొని వారిని ఆశీర్వదించారు. అనంతరం వైసీపీ నాయకులు గడికోటకొత్త రాజారెడ్డిని వైసీపీ నాయకులు  ని వారి స్వగృహాలలో ఆత్మీయ సమావేశం అయ్యారుఈ కార్యక్రమంలో వీరితో పాటు ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి,వైసీపీ వీరబల్లి మండల నాయకులు గాలివీటి.వీరనాగిరెడ్డి, ,రాయచోటి ఎక్స్ ఎంపీపీ పోలుసుబ్బారెడ్డి, వీరబల్లి ,వైసీపీ నాయకులు సత్యనారాయణ రెడ్డి,గంగిరెడ్డి,మధురెడ్డి,శ్రీనివాసులురెడ్డి, అనిల్ రెడ్డి,సాయి రెడ్డి పాల్గొన్నారు.



## పరిహారం ఇచ్చి, కొత్తగా లేఅవుట్‌కు మార్పిస్తాం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మంగంపేటకు వచ్చిన సందర్భంగా ఆర్ఆర్ 5 కాపుపల్లి, అరుంధతి వాడ, హరిజనవాడ గ్రామాలను కొత్తగా వేసిన లేఔట్ల లోనికి మారుస్తామని ఏబీ ఎండీసీ ఎండీ వి. జి వెంకటరెడ్డి శనివారం తెలిపారు. పరిహారం, స్థలాలను పరిశీలించి అతి త్వరలో అందరికీ పరిహారం ఇచ్చి కొత్తగా వేసిన లే అవుట్ కుఅన్నివసతులుకల్పించిఅక్కడికితరలిస్తామనిహామీఇచ్చారు.  ఈ కార్యక్ర మంలో ఆర్ ఆర్ 5 డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## వారహీ దేవి అలంకారంలో చాముండేశ్వరి దేవి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానికపట్టణంలోని వైఎంఆర్ కాలనీ లోని సత్యనారాయణ స్వామి ఆల యంలో నిర్వహిస్తున్న దసరా ఉత్స వాలలో భాగంగా శనివారం చాము ండేశ్వరి దేవి అమ్మవారికి వారాహి దేవి అలంకారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఖలీల్ అహ్మద్



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులుగా ఖలీల్ అహ్మద్ ను పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి  ఆదేశాలతో అన్నమయ్య జిల్లా పార్టీ కమిటీ  నియమించింది. ఈసందర్భంగా జిల్లా వైఎస్సా ర్సీపీ ఉపాధ్యక్షులు ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను జిల్లావైఎస్సార్సీపీఉపాధ్యక్షులుగా నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జిల్లా అధ్యక్షులు గడికోట శ్రీకాంత్ రెడ్డి, లకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్సీపీ పార్టీ మరింత బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని  తెలిపారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


## గౌతమి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక రూరల్ పరిధిలో ఉన్నగౌతమిమహిళాపాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి హాజరైన యోగివేమన యూనివర్సిటీ ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ డాక్టర్ కే.రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం అమ్మాయిలు విద్యలో రాణిస్తున్నారని, సాంకేతిక విద్యద్వారా సృజ నాత్మకతను పెంపొందించు కోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకుమంచిఉద్యోగ,ఉపాది అవకాశాలు ఉన్నా యన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో మంచి మార్కులుసాధించినవిద్యార్థులకు నగదు బహుమ తులను అందచేశారు. విద్యార్థ్ధినులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్‌బాబమ్మ,డైరెక్టర్లునాగూర్. రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, అకడమిక్ డీన్ అండ్ ప్రిన్సిపాల్ ఉమాకాంతం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




## అమ్మవారి శాలలో గాయత్రీ దేవి అలంకారం

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మెయిన్ బజార్‌లో నిర్వహిస్తున్నదసరాఉత్సవాలలో భాగంగా 7వ రోజు శనివారం గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయంవాసవీ మాతకు, తదితర దేవతామూర్తులకు విశేష పూజలు నిర్వహించి, హెూమాది కార్యక్రమాలు నిర్వహించి, సాయంత్రం అలంకారం, పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## పేద విద్యార్థినికి పాఠ్యపుస్తకాలు వితరణ



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** క్యాన్సర్‌వ్యాధితోమృతి చెందిన ప్రైవేట్ విద్యుత్ కార్మికుడు బి.సుబ్బయ్య కుమార్తె బోడిగె ల తేజస్విని పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు ఇఇఇ సాంకేతికవిద్య మొదటి సంవత్సరం చదువుతున్నందున తండ్రిలేని ఆ అమ్మాయికి కొంతైనా సహాయం చేయాలని పాఠ్యపుస్తకాలు, సాంకేతికవిద్యకు సంబంధించిన సామగ్రిని తోడ్పాటుగా అందించిన యీ కార్యక్రమంలో కడపజిల్లా ప్రైవేట్ విద్యుత్ కార్మికసంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఎక్కలూరు ఆంజనేయలు, గోమేధికమ్ సుదర్శన్ పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల సందర్భంగా మైదుకూరు అమ్మవారి శాలలో విద్యుత్ దీపాల వెలుగులు

### దసరా విజయదశమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగిస్తున్న మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివప్రసాద్ గుప్తా -విద్యుత్ కాంతులీనుతున్న మైదుకూరు సన్నాయి వాయిద్యాలతో బజా బజంత్రీలతో సంగీత స్వరాలు -అమ్మవారి సేవలో పలు రాజకీయ నాయకులకు ఆహ్వానం పలికి వారికి పూజలు సన్మానాలు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** దసరా విజయదశమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగిస్తున్న మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో మైదుకూరు అమ్మవారి ఆలయంలో ఎంతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులుగా ఉంటూ అమ్మవారి శాల కేంద్రంగా జరిగే పలు కార్యక్రమాలు దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించి ప్రజల మనల్ని పొందడం జరిగింది. దసరా ఉత్సవాల్లో భాగంగా పలు రాజకీయ నాయకులకు అమ్మవారి సేవలో పలు రాజకీయ నాయకులకు ఆహ్వానం పలికి పూజలు చేయించి వారికి సన్మానాలు చేయడం





జరిగింది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మైదుకూరులోని అమ్మవారి శాల నుండి విద్యుత్ దీపాలతో దేవివ్య మానంగ వెలిగిపోతున్న దేవి దేవతల విగ్రహాలతో విద్యుత్ అలంకరణ ఎంతో ఆకర్షణీయంగా రాత్రివేళ మరింత రంగురంగుల విద్యుత్ దీపాలు భక్తులను ప్రజా సమూహాన్ని ఆకర్షింప చేశాయి. అమ్మవారి అలంకరణతో పాటు రోజువారి కార్యక్రమంలో మైదుకూరు దసరా మహొత్సవం లో భాగంగా పలు కార్యక్రమాలు సన్నాయి వాయిద్యాలతో బజా బజంత్రీలతో సంగీత స్వరాలు నిరంతర పూజలతో భక్తుల కోలాహలంతో భజన కోలాటం తాళ భజన కార్యక్రమాలతో నిరంతరం పూజలు జరుగుతూనే ఉంటాయి. దసరా



ఉత్సవాలుఈ నవరాత్రి ఉత్సవాలు విజయదశమితో కలిపిపదిరోజులు వరుసగా జరుపుకుంటారు. ఎక్కువగా దసరా పండుగ సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వస్తుంది. హిందూ పురాణాలను అనుసరించివిజయదశమి చెడుపై మంచి విజయానికి సంకేతంగా జరుపుకుంటారు. తొమ్మిదిరోజులు వివిధ అవతారాల్లో మహిషాసురుని సేనలను నాశనం చేసిన పరాశక్తి తొమ్మిదోరోజున మహిషాసురుణ్ణి సంహరిం చింది. ఆ విజయానికి సూచనగా ఆ తరువాతిరోజు విజయదశమిగా పండుగ జరుపుకుంటారు ప్రజలు. మైసూరులోని అమ్మవారి పేరు చాముండేశ్వరీదేవి. మైసూరు దసరా ఉత్సవాలకు వందల ఏళ్ళ చరిత్ర ఉంది. ఈ పదిరోజులు జరిగే, పూజలు,





ఉత్సవాలు, ఊరేగిం పులు దేశంలో అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు మరియు మైదుకూరు పలు ప్రాంతాలలో పండుగ అంగరంగ వైభవంగా దసరా వేడుకలు జరుపుకోవడం జరుగుతుంది.



# బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం

### ఉద్యోగులను మోసం చేసిన ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు - ఆక్రందనదీక్షలో ఎస్టీయు నేతలు

**కడప మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిల చెల్లింపులో ప్రభుత్వం చూపుతున్న నిరంకుశ మొండివైఖరి దుర్మార్గమని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయు రాష్ట్ర మాజీప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఎస్టియు రాష్ట్ర సంఘ పిలుపు మేరకు కడప కలెక్టరేట్ ఎదుట జిల్లా శాఖ అధ్యక్షుడు పి.రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆక్రందన దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటో తేదీన చెల్లించాల్సిన జీతాలు, పెన్షన్లు ఎప్పుడు పడతాయో కూడా తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడం బాధాకరమన్నారు.సకాలంలో జీతాలు అందక సగటు వేతనజీవులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావన్నారు. అదేవిధంగా ప్రతి నెల జీతాలనుండి మినహాయించి పొదుపు చేసుకున్న జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు,ఫైనల్ పేమెంట్ల కోసం ధరఖాస్తు చేసుకుంటే,నెలల తరబడి చెల్లింపులు చేయక పోవడంతో ఉద్యోగులు పొదుపు చేసుకున్న సొమ్ముపై పలు అనుమానాలు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు, పిఆర్సీ, డిఏ తదితర బకాయిలు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. సిపియస్ రద్దు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను పరమ పవిత్రమైనదిగా ప్రకటించిన ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దుపై ఇచ్చిన మాటను తప్పి మడమ తిప్పి, నిన్న జిపిఎస్ పేరుతో గెజిట్ విడుదల చేయడం దుర్మార్గమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చ లేక పోయినపుడు ఆ ప్రభుత్వం రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి గతంలో ప్రకటించారని, మరి ఉద్యోగులకు ఇచ్చిన హామీల విషయంలో ఈ ప్రభుత్వం ఎన్ని సార్లు రాజీనామాలు చేయాల్సి వస్తుందో ఆలోచిం చాలన్నారు. రాజస్థాన్,ఛత్తీస్ గఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాలు ఉద్యోగుల పట్ల మానవతా ధృక్పథంతో సిపియస్ ను రద్దు చేసి ఓపియస్ ను అమలు చేస్తే, కేంద్రప్రభుత్వం నిరంకుశ ధోరణితో ఆయా రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు నిలుపుదల చేస్తామని ప్రకటిం చడం చూస్తుంటే ఉద్యోగులు,ప్రజల సొమ్ము కార్పొరేట్ శక్తులకు పంచి పెట్టడానికి కం కణం కట్టుకున్నట్లు అవగతమవు తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణం సిపియస్ ను రద్దు చేసి ఓపియస్ ను ప్రవేశపెట్టాలే తప్ప జిపియస్ లాంటి ప్రత్యామ్నయాలను అంగీకరించే ప్రసక్తేలేదన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వ రయ్య ఆక్రందన దీక్షకు సంఘీభావం ప్రకటిస్తూ,నూతన విద్యా విధానం, సిబిఎస్ఇ, ఐబి సిలబస్ అని బైజూస్, టోఫెల్ పేరుతో ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాం న్నారు.ప్రభుత్వ సంస్థలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్యారంగంలో సంస్కరణలు చేపట్టే టపుడు సంఘాలతో కానీ,మేథావులతో కానీ ఎలాంటి చర్చలు జరపకుండా చేసిన విలీనప్రక్రియ ఫలితంగా బడుగు బలహీన వర్గాల



పిల్లలు ప్రాథమిక విద్యకు దూరమవుతు న్నారన్నారు. తదనంతరం ఆక్రందన దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమిం పజేశారు.ఈ ఈ ఆక్రందన దీక్షల కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలగంగిరెడ్డి, దాదాపీర్, ఇలియాస్ బాషా, బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వెంకట సుబ్బయ్య,సీనియర్ నాయకులుజయ రామయ్య, రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, శీను, చంద్ర హాసరెడ్డి, మల్లేశు,ప్రతాప్ రెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యులుశేఖర్‌బాబు,విజయ భాస్కర్,శివారెడ్డి, గురుప్రసాద్ తదితరజిల్లా ,మండల బాధ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వైష్ణవి దేవి అలంకరణలో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం అమ్మ వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిన్న, పెద్దతారతమ్యంలేకుండా దుర్గామాత దర్శ నానికిబారులుతీరారు. మండలంలో పుణ్యక్షేత్ర మైన కన్యతీర్థంలోని శ్రీ బాల త్రిపుర సుందరిదేవి ఆలయంలో అమ్మవారు వైష్ణవిదేవి అలం కారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఉదయం అమ్మవారికి గణపతి పూజ, నవగ్రహపూజ, అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



# అంగన్వాడీ స్టాళ్లను సద్వినియోగం చేసుకోండి

### - తహసిల్దార్ రమాకుమారి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా క్యాంపుల్లో ఏర్పాటు చేస్తున్న అంగన్వాడి స్టాల్ లను సద్విని యోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ రామకుమారి కోరారు. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగంగా చాపాడు డివిజన్ స్త్రీ , శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ గుడిపాడు క్లస్టర్ సూపర్వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో చిన్న సింగన పల్లె లో అంగన్వాడి స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమాకుమారి, సూపర్వైజర్ సౌజన్య లు మాట్లాడుతూ అంగన్వాడి స్టాల్ లను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణులకు, బాలింతలకు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 5 ఏళ్ల లోపు చిన్నారులు పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యతను గుర్తించి, ఆరోగ్యంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే సరుకులు అన్నీ కూడా గర్భవతులు, బాలింతలు, పిల్లలుతినాలనిసూచించారు . పండ్లు, ఆకుకూ రలు, కూర గాయలు, వాటి లో ఉండే పోషక విలువల గురించి తల్లులకు చెప్పడం జరుగుతున్నదని, పౌష్టిక విలువలు కోల్పో కుండా వండే పద్ధతులు కూడా తల్లులకు తెలియజేస్తున్నామన్నారు. 6 నెలలు పూర్తయిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం జరిపి తల్లులకు తగిన సలహాలు ఇస్తూ, పిల్లలకు వైవిధ్య భరితమైన ఆహారాన్ని ఇవ్వాలని చెప్పడం జరుగు తోందన్నారు. తద్వారా పిల్ల లు పోషణ లేమికి గురికాకుండా ఉంటార న్నారు. గర్భవతి అని తెలియగానే ఆమెను అంగ న్వాడీ కేంద్రంలో నమోదు చేసుకొని, ఆమెను వైద్యుడికి రెఫర్ చేస్తూ.చెకప్ లు నిర్వహించి, ఆర్ సి హెచ్ -ఐడి ఇవ్వగానే, ఆన్లైన్ చేసి, ఆమె ను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకొని పౌష్టికాహారం, ఐరన్, క్యాల్షియం టాబ్లెట్లు ఇంటి కే పంపిణీ చేయడం



జరుగుతుందన్నారు. అంతే కాకుండా గర్భవతి అని తెలియగానే. గర్భవతి ఆహ్వాన కార్యక్రమం ద్వారా నమోదుచేసుకొని,ఆరోగ్యశాఖవారిసాయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి రెఫరల్ కూడా చేస్తున్నామన్నారు. రక్తహీనత, పౌష్టికాహార లోపంతోబాధపడుతున్నపిల్లలపైప్రత్యేక శ్రద్ధ వహించి, తద్వారా రక్త హీనతను పూర్తిగా నివారించగలుగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున, సచివాలయ ఏఎన్ఎం తులసి కుమారి ,సిహెచ్ఓహరి చందన, వీఆర్వోరుతమ్మ అంగన్వాడి కార్యకర్తలు టి.పద్మావతి, జయమ్మ, ఓబులమ్మ, వరలక్ష్మి,సరోజ,ఐ.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# ఏళ్ళు గడిచిన ఎక్కడికి గుంతలు అక్కడే

### – ఈ రోడ్డు పరిస్థితి ఇంతేనా సిపిఐ

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఏఊరైనా, ఏపల్లెలోఅయిన రోడ్లను అభివృద్ధి కి చిహ్నాలు గా భావిస్తారు. కాలిబాట నుండి జాతీయ రహదారి వరకు.మానవ సమాజాన్ని కలపడం లో రోడ్లు అత్యంత ప్రధానపాత్రనుపోషిస్తా యని, దురదృష్టవశాత్తు కడప జిల్లాలోని పోరుమామిళ్లలో అధికారులు, పాలకులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా రోడ్లు అత్యంత దారుణమైన స్థితికి చేరుకొని నరకాన్ని చూపిస్తు న్నాయని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు పోరుమామిళ్ళ మండలం నరసింగుపల్లి దగ్గర నుండి మల్లకతవ వరకుజరిగిన రోడ్డు విస్తరణ పనులు తనబృందంతో పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ళ పట్టణంలోగత 6 నెలల నుండీ 24 కోట్ల రూపాయల తో ఆర్ అండ్ బి ప్రధాన రహదారి విస్తరణ పనులు జరుగు తున్నాయన్నారు. అయితే నరసింగుపల్లి దగ్గర నుండి మల్లకతువ వరకు రోడ్డుకు ఇరువైపులా జేసిబితో గుంతలు త్రవ్వి, మట్టితో కూడిన డస్ట్ వేసి,అక్కడ క్కడ గుంత లువిడిచి పెట్టారన్నారు.. పోరుమామిళ్ళ పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి సిమెంట్ రోడ్డు,మధ్యలో డివైడర్స్ మొదలు పెట్టారన్నారు. డివైడర్ స్టేట్ బ్యాంక్ దగ్గరఆగిపోగా, అక్కడే సిమెంట్ రోడ్ బిట్ కట్ చేసి వదిలేసారన్నారు.ఆర్టీసీ బస్టాండ్ ముందు భాగం,వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, వెంకటేశ్వర సినిమా హాలుకు వెళ్లే దారి దగ్గర,సాయిబాబా గుడి దగ్గర సిమెంటు రోడ్డు వేయ కుండా బిట్లు బిట్లుగా విడిచి వాటికి డస్ట్ గాని, మట్టి గాని వేయకపో వడంతో వాహనదారులు చాలా అవస్థలు పడుతు న్నారన్నారు .చూడముచ్చటగా ఉన్న ప్రభుత్వ కళాశాల ప్రహరిగొడ,శ్రీ రామచంద్ర రిక్రియేషన్ క్లబ్ ప్రహరిగో డ,స్వామీ వివేకానంద ప్రహరీ గోడను కాంట్రాక్టర్లు కూల్చి వేస్తూ,డ్రైనేజీ కాలువను పగలగొట్టడంతో ఆపరి సరాలు మురికి నీరంతా చేరి దుర్వా సనవేదజల్లడంజరుగుతోంది. అన్నారు వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర నుండి ఒక ప్రక్క సింగిల్ లేయర్ తో సిమెంట్ రోడ్డు వేశారు. ఇరువైపులా వాహన రాకపోకలకు అడ్డంకిగా మారింద న్నారు.దీనికి తోడు దుమ్ము విపరీ తంగా వస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడు తున్నారన్నారు. దీంతోవాహనాలు క్రిందపడిప్రజలు గాయాల పాలవుతున్నార న్నారు.సాయిబాబా గుడిదగ్గర వర్షం వస్తే నీళ్లు ఎటు వెళ్లలేక అక్కడే నిలిచి కుంటలా మారుతుందన్నారు. కాంట్రాక్టర్లను ప్రజలు అడిగితే బిల్లులు రాకపోవడంతో పనులు ఆపామని, వచ్చినప్పుడు చూద్దా మంటున్నారన్నారు .ఇప్పటి కైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లు బాగుచేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, కార్యవర్గ సభ్యులు చెన్నయ్య, పిరయ్య పాల్గొన్నారు

# ప్రతి మండలంలో త్వరలో క్రైస్తవ సమాధులకు స్థలాలు ఏర్పాటు

### – వైకాపా క్రైస్తవ విభాగపు జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణం, గౌతమి నగర్ యేసుప్రభు చర్చి నందు క్రైస్తవ పాస్టర్ల సమావేశం జరిగింది.శనివారం పాస్టర్ ధనరాజు నాయకత్వంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా వైయస్సార్ పార్టీ క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాస్టర్లను గుర్తించి గౌరవేతన్నాని ఇవ్వడం పట్ల ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి థాంక్స్ జగనన్న అంటూ కృతజ్ఞతలు తెలియజేస్తు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.మూడో విడత పాస్టర్ల గౌరవేతనం కొరకు త్వరలో దరఖాస్తులు స్వీకరించ బడతాయని పాస్టర్ల కు జాన్ బాబు తెలిపారు. త్వరలో క్రైస్తవ సంఘా లకు ప్రతి మండలంలో క్రైస్తవ సమాధుల స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడిం చారు.క్రైస్తవుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ అహరోన్,పాస్టర్ సామ్సన్, పాస్టర్ రమణప్ప, పాస్టర్ మునిరాజు,పాస్టర్ భయ్యా రెడ్డి,పాస్టర్ సుధాకర్ రావు,పాస్టర్ యోబు,పాస్టర్ దినకర్,పాస్టర్ నారాయణప్ప,పాస్టర్ డేవిడ్ షాం, పాస్టర్ గోపాల్,పాస్టర్ దివాకర్ పాస్టర్ సుబ్రహ్మణ్యం,పాస్టర్ జాకోబ్,పాస్టర్ సుధాకర్ రాజు, పాస్టర్ అలెగ్జాండర్ సామ్యూల్ లు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ మైఫోర్స్ మహేష్

### – నియామక పత్రాన్ని అందజేసిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ మైఫోర్స్ మహేష్ నియామకపత్రాన్ని అందుకొన్నారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పందిస్తూ పార్టీ ఆవిర్భావం నుంచి మైఫోర్స్ మహేష్ పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్తున్నారని,అతని సేవలు గుర్తించి జనసేన పార్టీ రాష్ట్ర సమితి కార్యదర్శిగా నియమిస్తున్నామని తెలిపారు.అలాగే జనసేన పార్టీలోకి వచ్చే ప్రతి నాయకుడు పదవి ఆశించి పార్టీలోకి రాకుండా,ప్రజల బాగోగులు చూడటంతో పాటు పార్టీని అభివృద్ధి చేయడం కోసం పని చేయడమే ముఖ్య ఉద్దేశంగా పార్టీలోకి రావాలని పవన్ కళ్యాణ్ సూచించారు.వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వచ్చి,రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించే విధంగా పనిచేయాల్సిందిగా మైఫోర్స్ మహేష్ కు సూచించారు.పార్టీ పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆదినుంచి చిత్తూరు జిల్లాలో ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పనిచేస్తున్న మైఫోర్స్ మహేష్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికై నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.మున్ముందు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని కోరారు.తనను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్ను కున్నందుకు మైఫోర్స్ మహేష్ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరియు పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# జానపద గేయ సాహిత్యంపై పరిశోధనను పి.షాలిని డాక్టరేట్

**కురబలకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబల కోట మండల జానపద గేయ సాహి త్యంపై చేసిన పరిశోధనలకుగాను తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం నుండి తెలుగు విభాగపు పరిశోధక విద్యార్థిని పి.షాలినిడాక్టరేట్ అందుకొన్నారు.2017 సంవత్సరంలో పిహెచ్ డిలో చేరి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొపెసర్ ఆచార్య మూలే విజయలక్ష్మి మార్గదర్శకత్వంలో వై.జి.సురేంద్ర సతీమణి పి.షాలిని 6 సంవత్సరాల కాలంపాటు పరిశోధనలు చేసి యూని వర్సిటీకి సమర్పించడం జరిగింది. బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ సిఫార్సుల మేరకు,యూనివర్సిటీ ఎగ్జామినర్స్ బోర్డ్ యొక్క నివేదికను ఆమోదిం చాలని డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డిగ్రీ ఆఫ్ ఫిలాసఫీ) అవార్డును ప్రకటిం చాలని నిర్ణయించి,తెలుగులో పి హెచ్.డి.ని యూజీసీ నిబంధనలకు అనుగుణంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం,తిరుపతి వారిచే డిగ్రీ ప్రదానం చేయబడింది.ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న పి.షాలిని మాట్లాడుతూ తాను ఇది వరకే ఎం.ఏ.,ఎం.ఈడి.,ఎం.ఫీల్., పూర్తి చేసి పి.హెచ్.డిలో 2017 చేరడం జరిగిందని వెల్లడించారు. తొలుత కురబలకోట భజన పాటలపై ఎం.పిల్ పూర్తి చేసిన అనంతరం ఆరు సంవత్సరాల కాలం పాటు ఫీల్డ్ వర్క్ పైన రీసెర్చ్ చేసి పరిశోధన పత్రం సమర్పించడం జరిగిందని చెప్పారు. ముఖ్యంగా అంతరించిపోతున్న సాంస్కృతిక సాంప్రదాయ ఆచార వ్యవహారాలు కురబలకోట మండల జానపద గేయసాహిత్యాన్ని భావితరాలకు అందించాలనే సదుద్దేశంతో రీసెర్చ్ చేయడం జరిగిందని వెల్లడించారు. కురబలకోట మండల జానపద గేయ సాహిత్యం మరుగున పడకుండా వారసత్వ సంపదగా భవిష్యత్తు తరాలకు అందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఇందులో కురబలకోట మండలంలో జానపద కళలు, సంస్కృతిని గురించి సవివరంగా తెలియజేశామని స్పష్టం చేశారు.



# లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో శ్రీ దుర్గామాత అమ్మవారు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీ సాయినగర్ లోని శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో ఉన్న శ్రీ దుర్గామాత అమ్మవారు శనివారం భక్తులకు లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అలంకరణ, గణపతి పూజ, కుంకుమార్చన,దేవీఖడ్గమాల, తీర్థప్రసాదాల వినియోగం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయంకు వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా, కర్పూరాలను సమర్పించి పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# ఘనంగా శ్రీ చక్ర, నవగ్రహ పూజ కార్యక్రమం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో కొలువై ఉన్న శ్రీ అంకాలమ్మ దేవస్థానంలో శనివారం శ్రీ చక్ర నవగ్రహ తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులచే ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిరోజు అమ్మవారు ఒక్కొక్క అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా, శనివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ధూప దీప నైవేద్యాలు ప్రత్యేక అలంకరణ అనంతరం శ్రీ చక్ర నవగ్రహ పూజ కార్యక్రమాలను వేద పండితులచే ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, దసరా దేవి శరన్నవరాత్ర పురస్కరించుకొని ప్రతిరోజు ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది ఎండోమెంట్ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ధనలక్ష్మి దేవి అలంకారంలో పార్వతి అమ్మవారు

### వెల్లాల శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రాజుపాళెంమేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పార్వ తీదేవి అమ్మవారు రోజుకు ఒక అలంకారంలో భక్తుల కు దర్శనమిస్తున్నారు. శనివారం సాయంత్రం శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెల్లాల దేవస్థానం చైర్మన్ కానాల విజయలక్ష్మి, ఈవోబి.వి నరసయ్య మండల వైసీపీ నాయకుడు కానాల బలరాం రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు దసరా ఉత్స వాల పూజలు చేశారు. ఇక్కడ కొలువై ఉన్న పార్వతి దేవి అమ్మ వారు ఎంతో మహిమా న్వితమైన గ్రామదేవతగా భక్తులు కొలుస్తారు .శనివారం కావడంతో శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయంలో కూడా పెద్ద ఎత్తున భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడికి తరలివచ్చారు శ్రీ సంజీవరాయ స్వామి అన్నదాన సత్రంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## శ్రీ మహాలక్ష్మి అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు

### ప్రజలను అక్కట్టుకున్న జబర్దస్త్, సాంస్కృతిక కార్యక్రమాలు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చెన్నూరులో ఏడవ రోజు శనివారం రామలింగ చౌడేశ్వరి ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు శ్రీ గణపతి పూజ శ్రీ గణపతి పూజ అభిషేక పూజలు నిర్వహించారు. రాత్రి అమ్మవారికి శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారాన్ని నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి శ్రీ గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి భక్తులకు అనుమతిచ్చారు. పెద్ద ఎత్తున అమ్మవాళ్లను భక్తులు దర్శించుకున్నారు. శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చెన్నూరు రామాలయం వీధిలో వీరలక్ష్మి గారి బృందం చే కూచిపూడి నాట్యం. జబర్దస్త్ కళాకారులచే అలాగే శ్రీదేవి డ్రామా కంపెనీ నెల్లూరు కవిత టీములచేఇండియన్‌ఐడియల్‌సింగర్స్‌వారిచేఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు.



## మర్యాదపూర్వకంగా ఎస్ఐని కలిసిన సాయినాథ్ శర్మ అనుచరులు..



**కమలాపురం మేజర్ న్యూస్ :** కమలాపురం మండల ఎస్ ఐ హృషికేశవరెడ్డిని మండల టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ అనుచరులు మర్యాదపూర్వకంగా శనివారం కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. హృషి కేశవరెడ్డి కమలాపురం పోలీస్ స్టేషన్ కు ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు. శనివారం సాయినాథ శర్మ అనుచర వర్గమైన పెద్దపల్లి మాజీ సర్పంచ్ హరిత సుధాకర్, మహమ్మద్ రఫీ, రాజేంద్రరెడ్డి, శివారెడ్డి, హరి సంజీవులు ఎస్ఐకి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానం చేశారు, విధి నిర్వహణలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా కమలాపురంలో పోలీసులకు సహకారం అందిస్తామన్నారు..

## కన్యకా పరమేశ్వరి గజలక్ష్మి దేవి అలంకారంలో దర్శనం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో వెలసినటువంటి ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవ రాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా శనివారం సాయంకాల సమయాన శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో వాసవి దేవి భక్తులకు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. వాటిలో భాగంగా ఉదయాస్తవాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ధూపదీప నైవేద్యాల తో అనంతరం వైభవంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు దేవి నామస్మరణలతో ఆలయ లో తమ భక్తులను చెల్లించుకోవడం జరిగింది. అదేవిధంగా సాయంకాల సమయాన వాసవి అమ్మవారు గజలక్ష్మి దేవి అలంకారంలో శోభాయమానంగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన నాని ఇచ్చారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించగా అనంతరం అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ధనలక్ష్మి... కరుణించు...



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** ధనలక్ష్మిదేవి రావమ్మ... మమ్మేలుకోవమ్మా... అంటూ భక్తులు ధనలక్ష్మిదేవిని వేడుకున్నారు. పట్టణంలోని పాత మార్కెట్ లోని శ్రీమహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం నందు నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా శనివారం ధనలక్ష్మిదేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ కృష్ణాలయంలో ఆలయంలో శ్రీరామ.. జయ రామ.. జయ జయ రామ.

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని శివాలయం వీధిలోని శ్రీకృష్ణాలయంలో గత 7 రోజులుగా నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీరామ చంద్ర మూర్తి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## అన్నదానం కార్యక్రమం

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం కమిటి చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక మైదుకూరు రోడ్డు అన్వర్ థియేటర్ వద్ద శనివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేద ప్రజల అన్నదాత, ఆత్మబంధు చల్లా రాజగోపాల్ అని పలువురు ఆశీర్వదిస్తున్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా దాదాపు వెయ్యి మందికి పైగా అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పేద ప్రజల కడుపు నింపినపుడే తనకు తృప్తి ఉంటుందని ఆయన అన్నారు.




## అమ్మవారి సేవలో ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

### ఘనంగా స్వాగతం పలికిన ఆర్యవైశ్య సంఘం..



**కమలాపురం మేజర్ న్యూస్ :** కమలాపురం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దసరా మహోత్సవంలో భాగంగా శనివారం రాత్రి కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి ఆర్యవైశ్య సంఘ%శీ% కమిటీ సభ్యులు స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు, ధనలక్ష్మి దేవి అలంకారంలో ఉన్న వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలు అంతా సుభిక్షంగా ఉండాలని రైతులు పాడి పంటలతో తులతూగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు, ఈ పూజా కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు ఉత్తమారెడ్డి, కమలాపురం నగర పంచాయతీ వైస్ చైర్మన్లు మారుజోల్ల శ్రీనివాసలు రెడ్డి, మహమ్మద్ సాదిక్, ఉప మండల అధ్యక్షులు చెన్నకేశవరెడ్డి,, నగర పంచాయతీ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, ఆర్ వి ఎన్ ఆర్, లక్ష్మీనారాయణ రెడ్డి, కౌన్సిలర్ నిఖిల్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడి ఆపాలి




**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని శాంతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక పెద్ద మసీదు నుంచి మూడు రోడ్ల కూడలి వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇజ్రాయిల్ పాలస్తీనా పై క్రూరమైన వైమానిక దాడులు చేయడం ద్వారా చిన్నపిల్లలు మహిళలు అమాయక ప్రజలు బలవుతున్నారు. మన దేశ ప్రధాని మౌనం వీడి సంఘీభావం ప్రకటించి ఆ దేశ ప్రజలకు అవసరమైన మెడికల్ సామాగ్రి,ఆహార సామాగ్రి పంపిణీ చేసి మద్దతు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఒక దేశ ప్రధాని అయి ఉండి ఇజ్రాయిల్ లో జరుగుతున్న దాడులను ఖండించి వారిని ఆదుకోవాలని అన్నారు. వైసీపీ నాయకులు సైద్ అమీర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా ఆయుధాలు అమ్ముకునేందుకు ఇతర చిన్న దేశాల పైన దాడులకు ప్రేరేపించడం హేయమైన చర్యని అన్నారు. తక్షణం ఈ వైమానిక దాడులు ఆపి ప్రజల మానప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కార్ జి ముక్తిర్ అహ్మద్, ఫరీద్ బాబా, హుస్సేన్, సందాని, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు సుబ్బరామరాజు ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రాజంపేటనియోజకవర్గశాసనసభ్యులుమేడమల్లికార్జున్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ రామస్వామి రెడ్డి,జడ్పిటిసి ఇస్మాయిల్, జే సి ఎస్ కన్వీనర్ రెహ్మాన్ ఖాన్, సింగల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బలరాం రాజు, ఉప సర్పంచులు ఆకుల శివకుమార్, పెద్దినేని కాలువ ఉపసర్పంచ్ రఫిక్, ఎక్స్ ఎంపిటిసి మహేశ్వర్ రెడ్డి(బాబు),పాపన్న గారి పల్లి బాబు రెడ్డి, చింటూ రెడ్డి, ఈడిగ పల్లి హరి,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో ప్రజా ప్రతినిధులు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అయినటువంటిశ్రీకన్యకాపరమేశ్వరిఆలయంలోదేవి నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా శనివారం పులివెందుల ప్రజా ప్రతినిధులు అమ్మవారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్ తదితరులకు ఆర్యవైశ్య అధ్యక్షుడు కొత్త రవికుమార్ ఆహ్వానం పలకగా వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించగా అనంతరం ప్రత్యేక అలంకరణలో ఉన్నటువంటి అమ్మ ఓవారిని దర్శించుకుని ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగావైయస్‌మనోహర్‌రెడ్డిమాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో నవరాత్రులు వేడుకలు ఎంత వైభవంగా జరగడం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్యసంఘఅనుబంధసంస్థసభ్యులు పాల్గొన్నారు.

